జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం


ఆదిలాబాద్

మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్

ఆదివారం 22 నవంబర్ 2026 పేజీలు : 8

ఖానాపూర్ లో కన్నుల పండుగగా శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవం





శ్రావణపల్లి, కోయగూడెం బ్లాక్-3పై సింగరేణి,
తెలంగాణ జెన్‌కో మాత్రమే బిడ్లు
26వ విడత బొగ్గు గనుల వేలంలో ఆసక్తి
చూపిన పలు ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలు

మంచిర్యాల, 21,నవంబర్ (ప్రజాజ్యోతి):కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న బొగ్గు గనుల వేలం ప్రక్రియలో తెలంగాణకు చెందిన రెండు కీలక బొగ్గు బ్లాక్‌లు సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్‌కు దక్కే అవకాశాలు స్పష్టమవుతున్నాయి. 26వ విడత బొగ్గు గనుల వేలంలో భాగంగా శ్రావణపల్లి ఓపెన్‌కాస్ట్ ప్రాజెక్టు (ఓసీపీ), కోయగూడెం బ్లాక్-3 బొగ్గు గనులకు సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్‌తో పాటు తెలంగాణ పవర్ జనరేషన్ కార్పొరేషన్ లిమిటెడ్ (టీజీ జెన్‌కో) మాత్రమే సాంకేతిక బిడ్లు దాఖలు చేశాయి. ఈ రెండు బ్లాక్‌లకు సంబంధించి ఇతర ప్రైవేటు సంస్థలు బిడ్లు వేయకపోవడం ప్రాధాన్యత సంతరించుకుంది. నవంబర్ 20, 2026న విడుదల చేసిన బిడ్డర్ల జాబితా ప్రకారం శ్రావణపల్లి ఓసీపీకి టీజీ జెన్‌కో, సింగరేణి సంస్థలు బిడ్లు సమర్పించాయి. అదేవిధంగా కోయగూడెం బ్లాక్-3కు కూడా ఈ రెండు సంస్థలే సాంకేతిక బిడ్లు దాఖలు చేశాయి. దీంతో ఈ రెండు బొగ్గు బ్లాక్‌లపై సింగరేణి పోటీ ప్రధానంగా ప్రభుత్వ రంగ సంస్థ అయిన టీజీ జెన్‌కోతోనే ఉండనుంది. తదుపరి వేలం ప్రక్రియలో ఎవరు విజేతగా నిలుస్తారన్నది ఆసక్తికరంగా మారింది.

15 బొగ్గు గనులకు బిడ్లు..

బొగ్గు గనుల (ప్రత్యేక నిబంధనలు) చట్టం కింద 26వ విడత, గనులు మరియు ఖనిజాల (అభివృద్ధి, నియంత్రణ) చట్టం కింద 16వ విడత వేలం ప్రక్రియలో భాగంగా మొత్తం 15 బొగ్గు గనులకు సంబంధించి బిడ్డర్ల వివరాలను నామినేటెడ్ అథారిటీ వెల్లడించింది. దయూకప్పిన్, మీనాక్షి సెంట్రల్, బంధ ఉత్తర, సువాగాన్ టెలిసాహి, పాతాళ్ తూర్పు, సమ్మిట్ తూర్పు, నేరద్ మాలెగావ్, శ్రావణపల్లి ఓసీపీ, కోయగూడెం బ్లాక్-3, పట్టురి పిపారియా సౌత్, గోల్, టాంగర్హి సౌత్, బదితహాల్-కొందుదిహా, లేవండి, చతబార్ కంట్రీస్ తదితర బొగ్గు గనులకు వివిధ

11

అర్హులైన ఓటర్లెవరూ ఓటు హక్కును కోల్పోకుండా చర్యలు తీసుకోవాలి





8

మంచిర్యాల , 21, నవంబర్ (ప్రజాజ్యోతి):అర్హులైన ఓటర్లెవరూ ఓటు హక్కును కోల్పోకుండా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. హైదరాబాద్ నుంచి శనివారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల జిల్లా ఎన్నికల అధికారులు, ఎన్నికల రిజిస్ట్రేషన్ అధికారులు, సహాయ ఎన్నికల రిజిస్ట్రేషన్ అధికారులతో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ, షిఫ్టెడ్ (నివాసం మారిన), అబ్సెంట్ (అందుబాటులో లేని) ఓటర్ల విషయంలో బూత్ స్థాయి అధికారులు ఎన్యుమరేషన్ ఫారాలతో పాటు మరోసారి క్షేత్రస్థాయికి

అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

చేయూత పెన్షన్లు, ఇందిరమ్మ కుటుంబ బీమాతో నిరు పేదలకు ఆర్థిక భరోసా
15
బజార్‌హత్నూర్‌లో ఘనం గా నూతన పెన్షన్ మంజూరు పత్రాలు, కుటుంబబీమా పత్రాల పంపిణీ కార్యక్రమం
ప్రభుత్వ సలహాదారు పి. సుదర్శన్ రెడ్డి జిల్లా కలెక్టర్ రాజర్షి షా



నైనీ బొగ్గుతో ఒడిశా ఎన్టీపీసీ కనిహా ప్లాంట్‌కు సరఫరా

సింగరేణి సీఎండీ డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతి
బొగ్గు సరఫరాకు సింగరేణి సంసిద్ధత
ఎన్టీపీసీ సీఎండీ గురుదీప్ సింగ్‌తో సింగరేణి సీఎండీ భేటీ

మంచిర్యాల, 21, నవంబర్ (ప్రజాజ్యోతి): ఒడిశా రాష్ట్రంలోని నైనీ బొగ్గు బ్లాక్ నుంచి ఉత్పత్తి కానున్న బొగ్గును స్థానిక పరిశ్రమలతో పాటు ఎన్టీపీసీ కనిహా థర్మల్ విద్యుత్ కేంద్రానికి సరఫరా చేసేందుకు సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ సంసిద్ధత వ్యక్తం చేసింది. తెలంగాణ రాష్ట్ర అవసరాలకు ప్రథమ ప్రాధాన్యతనిస్తూ మిగిలిన బొగ్గును ఇతర అవసరాలకు వినియోగించుకునే దిశగా సింగరేణి చర్యలు చేపడుతోంది. ఈ మేరకు న్యూఢిల్లీలో ఎన్టీపీసీ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ గురుదీప్ సింగ్‌తో సింగరేణి సీఎండీ డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతి భేటీ అయ్యారు. ఈ సమావేశంలో సింగరేణి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూవ్‌మెంట్) బి.వెంకన్న, జనరల్ మేనేజర్ (కోఆర్డినేషన్, మార్కెటింగ్) టి.శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నైనీ బొగ్గు బ్లాక్‌లో జరుగుతున్న బొగ్గు ఉత్పత్తి వివరాలను సింగరేణి సీఎండీ ఎన్టీపీసీ సీఎండీకి వివరించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు తెలంగాణకు ప్రథమ ప్రాధాన్యతనిస్తూ యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రానికి నైనీ బొగ్గులో అధిక భాగాన్ని సరఫరా చేస్తున్నామని, మిగిలిన బొగ్గును స్థానిక పరిశ్రమలకు అందిస్తున్నట్లు వివరించారు. ఇప్పటికే ఎన్టీపీసీతో ఉన్న బొగ్గు సరఫరా ఒప్పందాలకు అదనంగా కనిహా థర్మల్ విద్యుత్ కేంద్రానికి కూడా బొగ్గు సరఫరా చేసేందుకు సిద్ధంగా ఉన్నామని, తెలంగాణతో పాటు మహారాష్ట్ర, కర్ణాటక తదితర రాష్ట్రాల్లోని ఎన్టీపీసీ విద్యుత్ కేంద్రాలకు సింగరేణి దశాబ్దాలుగా ఒప్పందాల ప్రకారం బొగ్గు సరఫరా చేస్తోందని సి ఎం డి బుద్ధప్రకాష్ జ్యోతి వివరించారు. సంస్థ ఉత్పత్తి చేస్తున్న బొగ్గులో తెలంగాణ తర్వాత అత్యధికంగా ఎన్టీపీసీ ప్లాంట్లకే సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. నైనీ బొగ్గు బ్లాక్ నుంచి వచ్చే ఏడాది నుంచి ఏటా 10 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యంగా ఉందని, సుమారు నాలుగు దశాబ్దాల పాటు ఈ బ్లాక్‌లో బొగ్గు ఉత్పత్తి కొనసాగుతుందని, ఈ నేపథ్యంలో కనిహా థర్మల్ విద్యుత్ కేంద్రానికి దీర్ఘకాలిక ఒప్పందం ద్వారా బొగ్గు సరఫరా చేసేందుకు సింగరేణి సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. దీనిపై ఎన్టీపీసీ సీఎండీ గురుదీప్ సింగ్ సానుకూలంగా స్పందిస్తూ, ప్రస్తుతం తమ ప్లాంట్‌కు ఇతర ప్రభుత్వ రంగ బొగ్గు సంస్థల నుంచి బొగ్గు సేకరిస్తున్నామని తెలిపారు. నైనీ బొగ్గు బ్లాక్ తమ ప్లాంట్‌కు సమీపంలోనే ఉన్నందున అక్కడి నుంచి బొగ్గు సరఫరా పొందే అవకాశాలను పరిశీలిస్తామని తెలిపారు . దీంతో



సింగరేణికి ఒడిశాలోని ఎన్టీపీసీ ప్లాంట్‌కు బొగ్గు సరఫరా చేసే మరో అవకాశం లభించనుంది.

మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతనం రూ.42 వేలు చెల్లించాలి

ఉద్యోగ భద్రత, ఈపీఎఫ్, ఈఎస్ఐ,
పెన్షన్, ఇన్సూరెన్స్ సౌకర్యాలు కల్పించాలి
డిసెంబర్ 1, 2, 3 తేదీల్లో ఛలో ఢిల్లీ
-- వాల్ పోస్టర్లు విడుదల

మంచిర్యాల, 21, నవంబర్ (ప్రజాజ్యోతి): ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందిస్తున్న కార్మికులకు కనీస వేతనం రూ.42 వేలు చెల్లించడంతో పాటు ఉద్యోగ భద్రత, ఈపీఎఫ్, ఈఎస్ఐ, పెన్షన్, ఇన్సూరెన్స్ సౌకర్యాలు కల్పించాలని మధ్యాహ్న భోజన కార్మిక సంఘం (సీఐటీయూ) జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దాగం రాజారాం డిమాండ్ చేశారు. మంచిర్యాల పట్టణంలోని సీఐటీయూ జిల్లా కార్యాలయంలో శనివారం తెలంగాణ మధ్యాహ్న భోజన కార్మికుల యూనియన్ జిల్లా కమిటీ సమావేశం ఎం.డి. కరీంబి అధ్యక్షతన నిర్వహించారు. అనంతరం కార్మికుల సమస్యల పరిష్కారం, లేబర్ కోడ్ల రద్దు, కనీస వేతనం రూ.42 వేలు, కనీస పెన్షన్ పెంపు తదితర డిమాండ్ల సాధన కోసం డిసెంబర్ 1, 2, 3 తేదీల్లో నిర్వహించనున్న ఛలో ఢిల్లీ పార్లమెంట్ కార్యక్రమానికి సంబంధించిన వాల్ పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా దాగం రాజారాం మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో పేద





విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందిస్తున్న కార్మికుల సమస్యలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని అన్నారు. సుమారు 20 ఏళ్లుగా పనిచేస్తున్నప్పటికీ కార్మికులకు సరైన గుర్తింపు లభించడం లేదన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుతున్నా మెనూ చార్జీలు పెంచకపోవడం వల్ల కార్మికులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. కోడిగుడ్ల ధరలు రోజురోజుకూ పెరుగుతున్నా ప్రభుత్వం వాటికి అనుగుణంగా నిధులు కేటాయించడం లేదని విమర్శించారు. హరే రామ హరే కృష్ణ స్వచ్ఛంద సంస్థ ద్వారా ప్రభుత్వ పాఠశాలలకు సరఫరా చేస్తున్న అల్పాహారం నాణ్యతపై కూడా దృష్టి సారించాలని కోరారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ మాట్లాడుతూ, మధ్యాహ్న భోజన కార్మికులను కార్మికులుగా గుర్తించి, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మెనూ చార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు. కోడిగుడ్లు, గ్యాస్‌ను ఉచితంగా పంపిణీ చేయడంతో పాటు కనీస వేతనాలు చెల్లించాలని, ఉద్యోగ భద్రత, పెన్షన్, ఇన్సూరెన్స్ సౌకర్యాలు కల్పించాలని కోరారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం డిసెంబర్ 1న ఉదయం 10 గంటలకు ఢిల్లీలోని రాంలీలా మైదానం నుంచి పార్లమెంట్‌కు ప్రదర్శన నిర్వహించనున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నుంచి స్పష్టమైన హామీ వచ్చే వరకు పోరాటాన్ని కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎం.డి. రఫియా, జిల్లా కమిటీ సభ్యులు మధునమ్మ, సవిత, రమాదేవి, సరిత తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రత్యేక చొరవ







విద్యార్థులకు మెరుగైన విద్యా వసతుల కల్పనే లక్ష్యం

ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు

75 బెంచీలు అందజేతకు హామీ..

వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభం

నాటికి నూతన పాఠశాల భవనం నిర్మాణం

మంచిర్యాల, 21, నవంబర్ (ప్రజాజ్యోతి): ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన విద్యా వసతులు కల్పించడమే లక్ష్యంగా ప్రత్యేక చొరవ తీసుకుంటున్నామని మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు అన్నారు. మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 20వ డివిజన్ ఏసిసి లో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను శనివారం ఆయన సందర్శించారు. మంచిర్యాల జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ జన్మదినం సందర్భంగా పాఠశాల విద్యార్థులకు బిస్కెట్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులతో మాట్లాడారు . విద్యార్థులకు అందుతున్న విద్యాబోధన, ఉదయం అల్పాహారం, పాఠశాలలోని మౌలిక వసతులు, వాటి అవసరాలు, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల సౌకర్యార్థం డిసెంబర్ నెలలో 75 బెంచీలు అందజేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభం నాటికి పాఠశాలకు నూతన భవనం నిర్మిస్తామని ప్రకటించారు. మంచిర్యాల నియోజకవర్గ పరిధిలో అవసరమైన ఇతర ప్రభుత్వ పాఠశాలలకు సైతం బెంచీలు అందించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందించడం, ప్రతి ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్, ఎంఈఓ మాలతి, మంచిర్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ రామగిరి బానేష్, జిల్లా ఐఎన్‌టీయూసీ అధ్యక్షుడు పూదరి తిరుపతి, స్థానిక కార్పొరేటర్ గంగవరపు వెంకటేశ్వర్లు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ సల్ల మహేష్, కార్పొరేటర్లు, ఉపాధ్యాయులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకారుల సమస్యలు పరిష్కరించాలి

మత్స్యకారులకు 100 శాతం సబ్సిడీతో రూ.5 లక్షల రుణం అందించాలి

వాడబలిజ సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు బోడెంకి మహేష్

మంచిర్యాలలో ఘనంగా ప్రపంచ మత్స్యకారుల దినోత్సవ వేడుకలు



మంచిర్యాల, 21, నవంబర్ (ప్రజాజ్యోతి): వాడబలిజ సేవా సంఘం మంచిర్యాల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్రపంచ మత్స్యకారుల దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు బోడెంకి మహేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో సంఘం నాయకులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సంఘం గౌరవ అధ్యక్షుడు ఎర్రోళ్ల మల్లయ్య జెండా ఆవిష్కరించగా, మత్స్యకారుల ఐక్యత వర్ధిల్లాలి, జై వాడబలిజ అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు బోడెంకి మహేష్ మాట్లాడుతూ, నేడు ప్రపంచవ్యాప్తంగా మత్స్యకారుల దినోత్సవాన్ని నిర్వహిస్తున్నప్పటికీ, మత్స్య కారుల సమస్యలు మాత్రం పరిష్కారానికి నోచుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. స్వాతంత్ర్యం వచ్చి ఎనిమిది దశాబ్దాలు గడుస్తున్నా మత్స్యకారులు విద్య, వైద్యం, రాజకీయ రంగాల్లో వెనుకబడి ఉన్నారని పేర్కొన్నారు. మంచిర్యాల జిల్లాలో వాడబలిజ, బెస్త, గంగపుత్ర కులాలకు చెందిన మత్స్యకారుల ఆర్థిక స్థితిగతులు మెరుగుపరిచేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. మత్స్యకారులకు ఎలాంటి షరతులు లేకుండా 100 శాతం సబ్సిడీతో రూ.5 లక్షల రుణం అందించాలని, 50 ఏళ్లు నిండిన వారికి పింఛన్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. జిల్లాలోని అన్ని మండల కేంద్రాల్లో మత్స్య మార్కెట్లు ఏర్పాటు చేయాలని కోరారు. వాడబలిజ కులానికి కుల ధ్రువీకరణ పత్రాలు జారీ చేసే విషయంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని, ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు గారే శంకర్, జిల్లా కోశాధికారి గగ్గూరి రాజన్న, జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల దశరథం, జిల్లా సహాయ కార్యదర్శి ఎర్రోళ్ల రాజేష్, పట్టణ అధ్యక్షుడు గగ్గూరి సత్తయ్య, గగ్గూరి తిరుపతి, పట్టణ ప్రధాన కార్యదర్శి బోడెంకి కుమార్, పట్టణ ప్రచార కార్యదర్శి నాగుల రమేష్, బద్ది మల్లేష్, గగ్గూరి రాజు, గంప రాజేష్, బోడెంకి మనోజ్, పానేం సతీష్ తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల కష్టసుఖాల్లో అండగా నిలుస్తున్న సురేఖమ్మకు జన్మదిన శుభాకాంక్షలు

మంచిర్యాల మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికుల ప్రతినిధులు

ఘనంగా కొక్కిరాల సురేఖమ్మ జన్మదిన వేడుకలు



మంచిర్యాల, నవంబర్ 21 (ప్రజాజ్యోతి): మున్సిపల్ కార్మికులకు ఏ సమస్య వచ్చినా, ఎలాంటి కష్టం ఎదురైనా అండగా ఉంటానంటూ ముందుండి నడిపిస్తున్న సురేఖమ్మ సేవలు మరువలేనివని మంచిర్యాల మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికుల ప్రతినిధులు అన్నారు.మంచిర్యాల నియోజకవర్గ మాజీ డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖమ్మ జన్మదిన వేడుకలను మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కాంట్రాక్ట్ కార్మిక సంఘం ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ఆమెకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కార్మిక సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ, కార్మికుల సమస్యలను ఎప్పటికప్పుడు గౌరవనీయ శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు దృష్టికి తీసుకెళ్లి, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ అన్ని విధాలుగా తమకు తోడుగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. అలాంటి నాయకురాలి జన్మదిన వేడుకలను కార్మికులందరి సమక్షంలో జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఆమె నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కాంట్రాక్ట్ కార్మిక సంఘం గౌరవాధ్యక్షులు, 11వ డివిజన్ కార్పొరేటర్ సుధమల్ల హరికృష్ణ, అధ్యక్షులు కొయ్యల వెంకటి, వర్కింగ్ ప్రెసిడెంట్ బుడిద శ్యాంకుమార్, ప్రధాన కార్యదర్శి కోకిల శ్రీనివాస్, కొయ్యల గణేష్, మెట్టూరి సాగర్, ఆవునూరి శ్రీనివాస్, ఇప్ప రవి, ఉదయ్ కుమార్, ఎలకలూరి పద్మ, మాడుగుల రాజ్యం, తుంగపిండి రమేష్, కలగూర రజిత, బుర్ల తిరుపతి, పులి రాజేందర్, శ్రీనివాస్, ఆవుల రమేష్, మాడుగుల రమేష్, చిట్యాల రవీందర్‌తో పాటు పెద్ద సంఖ్యలో మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

టిబిజికేఎస్ సంఘం ఆధ్వర్యంలో ఎస్ఆర్పీ-1 గని వద్ద అలై బలై కార్యక్రమం

గని కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి

యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేతిరెడ్డి సురేందర్ రెడ్డి

మంచిర్యాల, 21, నవంబర్ (ప్రజాజ్యోతి): ఎస్ఆర్పీ-1 గనిలో కార్మికులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టిబిజికేఎస్) ఆధ్వర్యంలో ఏరియా వైస్ ప్రెసిడెంట్ బండి రమేష్ అధ్యక్షతన అలై బలై కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేతిరెడ్డి సురేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను యూనియన్ నాయకుల దృష్టికి తీసుకొచ్చారు. ముఖ్యంగా కోల్కట్టర్ కార్మికులకు 4 అడుగుల డ్రిల్ రాడ్లు సక్రమంగా సరఫరా కాకపోవడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. లైన్ కార్మికులకు లైన్‌మెన్ కీలు అందుబాటులో లేకపోవడంతో లైన్లు కొట్టే సమయంలో ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. దీనివల్ల ఖాళీ, నిండిన ట్రబ్‌లు సక్రమంగా వెళ్లకపోవడం, దిగడం, ఎక్కడం వంటి సమస్యలతో ట్రామింగ్ కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. అదేవిధంగా నాణ్యమైన షూలు సరఫరా చేయకపోవడం, ఆరు నెలలకు ఒకసారి అందించాల్సిన షూలు మూడు నెలలకే అందుబాటులో లేకపోవడం, హ్యాండ్ గ్లౌజులు లేక చేతులకు చిన్నచిన్న గాయాలవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యాలయాల నిర్వహణకు అవసరమైన స్టేషనరీ, రికార్డుల కోసం లాంగ్ నోట్‌బుక్స్, చిన్న పుస్తకాలు, పేపర్ బండిళ్లు సరఫరా చేయకపోవడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయని నాయకులకు వివరించారు.



కార్మికులు తమకు తెలిపిన సమస్యలను యూనియన్ నాయకులు మైన్ మేనేజర్ ఆత్మారావు సహాని దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై ఆయన సానుకూలంగా స్పందిస్తూ సమస్యలన్నింటినీ పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఇదే కార్యక్రమంలో యూనియన్ సీనియర్ నాయకుడు పెండ్లి రవీందర్‌ను ఏరియా చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా నియమిస్తూ నియామక పత్రాన్ని మైన్ మేనేజర్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ పెట్టం లక్ష్మణ్, సెంట్రల్ కమిటీ నాయకులు నీలం సదయ్య, కోలిపాక సమ్మయ్య, బ్రాంచ్ సెక్రటరీ రామిడి మహేందర్ రెడ్డి, ఏరియా జాయింట్ సెక్రటరీ తిరుపతిరావు, ఫిట్ సెక్రటరీ వికాస్, అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ మేడం తిరుపతితో పాటు మైన్ నాయకులు శ్రీకాంత్, సతీష్, కాస రాజు, ప్రవీణ్, మల్లయ్య, వేణుగోపాల్, కొమ్ము రవి, అనిల్, రాజయ్య, రాజేశ్వరరావు, రవిచందర్, ఒల్లాల రవి, దేవేందర్ తదితర నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

అర్హులైన ఓటర్లెవరూ ఓటు హక్కును కోల్పోకుండా చర్యలు తీసుకోవాలి

షిఫ్టెడ్, ఆబ్సెంట్ ఓటర్ల వివరాలను క్షేత్రస్థాయిలో మరోసారి పరిశీలించాలి

రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి

మంచిర్యాల , 21, నవంబర్ (ప్రజాజ్యోతి):అర్హులైన ఓటర్లెవరూ ఓటు హక్కును కోల్పోకుండా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. హైదరాబాద్ నుంచి శనివారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల జిల్లా ఎన్నికల అధికారులు, ఎన్నికల రిజిస్ట్రేషన్ అధికారులు, సహాయ ఎన్నికల రిజిస్ట్రేషన్ అధికారులతో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ, షిఫ్టెడ్ (నివాసం మారిన), అబ్సెంట్ (అందుబాటులో లేని) ఓటర్ల విషయంలో బూత్ స్థాయి అధికారులు ఎన్యుమరేషన్ ఫారాలతో పాటు మరోసారి క్షేత్రస్థాయికి వెళ్లి సంబంధిత ఓటర్ల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాలని ఆదేశించారు. అర్హులైన ఓటర్లు ఎవరూ ఓటు హక్కును కోల్పోకుండా తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఓటు హక్కు పునరుద్ధరణకు లభించిన ఈ అవకాశాన్ని అర్హులైన ప్రతి ఒక్కరూ వినియోగించుకునేలా రాజకీయ పార్టీలు, మీడియా, బూత్ స్థాయి ఏజెంట్లు, బూత్ స్థాయి అధికారుల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించాలని సూచించారు. ఇప్పటికే ప్రచారం చేసినప్పటికీ దరఖాస్తు చేసుకోకుండా మిగిలిపోయిన అర్హులైన ఓటర్లను గుర్తించి, వారికి మరోసారి అవగాహన కల్పించాలని తెలిపారు. ఎ.ఎస్.డి.డి. జాబితాలో ఉన్నప్పటికీ నివాసం మారని ఓటర్లు నివాస ధ్రువీకరణ పత్రాలు సమర్పించవలసిన అవసరం లేదని, నివాసం మారిన వారు



మాత్రం ఎన్యుమరేషన్ ఫారంతో పాటు అనాక్సర్-సి సమర్పించాలని వివరించారు. ఈ ప్రక్రియపై సహాయ ఎన్నికల రిజిస్ట్రేషన్ అధికారులు, బూత్ స్థాయి అధికారులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించి, క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేసేలా పర్యవేక్షించాలని తెలిపారు . జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, జిల్లాలో మొత్తం 1 లక్ష 14 వేల 468 మంది ఓటర్లకు సంబంధించిన వివరాలు పరిశీలనలో ఉన్నాయని తెలిపారు. జిల్లాలోని సింగరేణి ప్రాంతాలలో ఉద్యోగులు ఇతర ప్రాంతాలకు బదిలీ కావడం, ప్రజలు నివాసాలు మారడం వంటి కారణాలతో షిఫ్టెడ్ ఓటర్ల సంఖ్య అధికంగా ఉందని, మరణించిన ఓటర్లకు సంబంధించిన కేసులు ఉన్నాయని తెలిపారు. ఈ వివరాలను అనుబంధ జాబితాతో సహా ముద్రించి మరోసారి క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి, వాస్తవ వివరాలను నిర్ధారిస్తామని



తెలిపారు. ముసాయిదా జాబితా అనంతరం క్లెయిమ్స్, అబ్జెక్షన్స్ సమయంలో పేర్లు తొలగించబడిన కొందరు ఓటర్లు ఫారం-6 సమర్పించారని, వాటికి సంబంధించిన వివరాలను మరోసారి పరిశీలించి అర్హులైన వారి పేర్లను ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం జాబితాలో చేర్చేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రత్యేకంగా బెల్లంపల్లి, మంచిర్యాల, క్యాతనపల్లి, మందమర్రి పట్టణ ప్రాంతాలలో సింగరేణి ఉద్యోగుల బదిలీలు, నివాస మార్పుల కారణంగా ఓటర్ల వివరాలలో మార్పులు చోటుచేసుకున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య, జిల్లా రెవెన్యూ అధికారి మోతీరాం, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ చంద్రకళ, మంచిర్యాల రాజస్వ మండలాధికారి శ్రీనివాసరావు, ఎన్నికల విభాగం అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీరాంపూర్ ఏరియా వర్క్‌షాప్‌లో ఐఎన్టీయూసీ గేట్ మీటింగ్

కార్మికుల సంక్షేమం, హక్కుల సాధనే ఐఎన్టీయూసీ ప్రధాన లక్ష్యం -- కాంపెల్లి సమ్మయ్య

వర్క్‌షాప్‌లో పూర్తిస్థాయి క్యాంటీన్ ఏర్పాటు చేయాలి.. కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

మంచిర్యాల, 21, నవంబర్ (ప్రజాజ్యోతి): సింగరేణి కార్మికుల సంక్షేమం, హక్కుల పరిరక్షణ, వారి న్యాయమైన సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఐఎన్టీయూసీ నిరంతరం పోరాటం సాగిస్తోందని ఐఎన్టీయూసీ కేంద్ర సీనియర్ ఉపాధ్యక్షులు, క్రమశిక్షణ సంఘం చైర్మన్ కాంపెల్లి సమ్మయ్య అన్నారు. ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్, తెలంగాణ రాష్ట్ర మినిమం వేజెస్ అడ్వైజరీ బోర్డు చైర్మన్ డాక్టర్ బి. జనక్ ప్రసాద్ ఆదేశాల మేరకు శనివారం శ్రీరాంపూర్ ఏరియా వర్క్‌షాప్‌లో మొదటి బదిలీ సమయంలో పిట్ కమిటీ ఆధ్వర్యంలో గేట్ మీటింగ్ నిర్వహించారు. శ్రీరాంపూర్ బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ చాట్ల అశోక్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి కాంపెల్లి సమ్మయ్య ముఖ్య అతిథిగా, కేంద్ర ఉపాధ్యక్షులు కలవేణి శ్యామ్, జనరల్ సెక్రటరీలు ఏనుగు రవీందర్ రెడ్డి, జీవన్ జోయల్ విశిష్ట అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సమ్మయ్య మాట్లాడుతూ, సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల మేనిఫెస్టోలో కార్మికులకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేసేందుకు డాక్టర్ బి. జనక్ ప్రసాద్ కృషి చేస్తున్నారని తెలిపారు. రాష్ట్ర మంత్రులతో పాటు సింగరేణి యాజమాన్యంతో పలుమార్లు చర్చలు జరుపుతూ కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపుతున్నారని పేర్కొన్నారు. గుర్తింపు సంఘంగా కొనసాగుతున్న ఏఐటీయూసీ కార్మికుల సమస్యలకు శాశ్వత పరిష్కారాలు చూపకుండా ధర్నాలు, రిలే నిరాహార దీక్షలకే పరిమితమవుతోందని విమర్శించారు. గతంలో టీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో సింగరేణి సంస్థకు ఆర్థిక నష్టం కలిగించే విధానాలు, బొగ్గు గనులను ప్రైవేటు పెట్టుబడిదారులకు అప్పగించే విధానాలకు మద్దతు పలికిన అంశాలను కార్మికులు గుర్తుంచుకోవాలని అన్నారు. కొత్త వేషాలతో కార్మికుల వద్దకు వస్తున్న నాయకుల మాటలను గుడ్డిగా నమ్మకుండా వారి గత చరిత్ర, కార్మికులకు చేసిన సేవలను బేరీజు వేసుకోవాలని సూచించారు. కార్మికుల హక్కులు, సంక్షేమం, ఉద్యోగ భద్రత, సంస్థ పరిరక్షణ కోసం పోరాడే ఐఎన్టీయూసీని గుర్తించి సరైన నిర్ణయం తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వర్క్‌షాప్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరిస్తూ పలు డిమాండ్లను యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లారు. వర్క్‌షాప్‌లో 220 మంది



శాశ్వత ఉద్యోగులు, 30 మంది ఔట్‌సోర్సింగ్ కార్మికులు కలిపి 250 మందికి పైగా పనిచేస్తుండగా, పక్కనే ఉన్న ఏరియా స్టోర్స్‌లో మరో 150 మంది విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. ప్రస్తుతం ఆర్కే-7 గని నుంచి సరఫరా అవుతున్న క్యాంటీన్ టిఫిన్స్ సరిపోవడం లేదని, కార్మికుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని వర్క్‌షాప్ ప్రాంగణంలోనే వంటశాలతో కూడిన పూర్తిస్థాయి క్యాంటీన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. టెండాల్, టెండాల్ సూపర్‌వైజర్లు, హెల్పర్లు తదితర కేటగిరీల్లో సంవత్సరాలుగా యాక్టింగ్ విధులు నిర్వహిస్తున్న కార్మికులకు గతంలో చేసిన యాక్టింగ్ సర్వీసును పరిగణనలోకి తీసుకోకుండా ఇటీవల చేసిన సర్వీసునే పరిగణించడం వల్ల సీనియర్ కార్మికులు పదోన్నతుల్లో నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పాత యాక్టింగ్ సర్వీసును కూడా పరిగణనలోకి తీసుకొని అర్హులకు పదోన్నతులు కల్పించాలని కోరారు. వర్క్‌షాప్‌లో పదవీ విరమణ చేసిన ఉద్యోగుల స్థానాల్లో కొత్త నియామకాలు చేపట్టకపోవడంతో ప్రస్తుతం పనిచేస్తున్న వారిపై అదనపు పని భారం పడుతోందన్నారు. ప్రతి ట్రేడ్‌మెన్‌కు తగిన నైపుణ్యం కలిగిన హెల్పర్లను నియమించాలని, అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నవారిని, ప్రమాదాలకు గురైనవారిని హెల్పర్లుగా కొనసాగించడం వల్ల పనుల్లో ఇబ్బందులు తలెత్తుతున్నాయని పేర్కొన్నారు. అత్యవసర పరిస్థితుల్లో కార్మికులు కోరే సెలవులు, రెస్టులను మానవతా దృక్పథంతో మంజూరు చేయాలని కోరారు. ట్రేడ్‌మెన్ ఉద్యోగులకు నాణ్యమైన పనిముట్లు, హ్యాండ్ గ్లౌజులు, రక్షణ షూస్, ఇతర భద్రతా పరికరాలు, అవసరమైన మెటీరియల్ అందించాలని డిమాండ్ చేశారు. మహిళా ఉద్యోగులకు చేంజ్ ఆఫ్



జాబ్ పేరుతో వారి శక్తికి మించిన పనులు అప్పగించకుండా, వారు సమర్థవంతంగా నిర్వహించే మోటార్ వైండింగ్, రిపేరింగ్ పనులను కేటాయించాలని సూచించారు. ఇటీవల కోతుల దాడిలో ఇద్దరు కార్మికులు గాయపడిన నేపథ్యంలో వర్క్‌షాప్ ప్రాంగణంలో కోతుల బెడద నివారణకు చర్యలు చేపట్టాలని కోరారు. నస్పూర్ కాలనీ, ఆర్కే-5 కాలనీ, బంగ్లాస్, సీసీసీ టౌన్‌షిప్‌లకు పని దినాల్లో ఇద్దరు ఎలక్ట్రీషియన్లను నియమిస్తున్నప్పటికీ, ఆదివారం ప్లేడే రోజున రెండు సెక్షన్లకు కలిపి ఒక్కరినే కేటాయించడం వల్ల ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. ఆదివారం కూడా ఇద్దరు ఎలక్ట్రీషియన్లను నియమించి నిరంతర విద్యుత్ సరఫరాకు చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే ఎలక్ట్రీషియన్ ఉద్యోగులకు డి-గ్రేడ్ నుంచి సి-గ్రేడ్‌కు గతంలో అమలైన విధానంలో పదోన్నతులు కల్పించాలని, ఫస్ట్ ఎయిడ్ సర్టిఫికెట్ నిబంధన పేరుతో నిలిపివేసిన పదోన్నతులను వెంటనే పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. అవసరమైతే సంస్థ ఆధ్వర్యంలోనే ఫస్ట్ ఎయిడ్ శిక్షణ తరగతులు నిర్వహించాలని సూచించారు. వర్క్‌షాప్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలన్నింటినీ యాజమాన్యం సానుకూలంగా పరిశీలించి తక్షణమే పరిష్కరించాలని, కార్మికుల సంక్షేమం, భద్రత, గౌరవప్రదమైన పని వాతావరణానికి ప్రాధాన్యత ఇవ్వాలని కాంపెల్లి సమ్మయ్య కోరారు. ఈ కార్యక్రమంలో ఏరియా వైస్ ప్రెసిడెంట్లు శీలం చిన్నయ్య, ల్యాగల శ్రీనివాస్, ఏరియా కార్యదర్శి కె. వెంకటేశ్వర్లు, పిట్ సెక్రటరీ బి. రమేష్, ఏరియా కార్యదర్శులు మహేష్, రాయస్వామి, సతీష్, ఎ. మహేష్ రాజు, సిహెచ్. మోహన్, రాయలింగు, రమేష్, రాజేందర్, తిరుపతి, రాయమల్లు, తాళ్ల బాపు, ఆనంద్, శ్రీనివాస్, రాజేష్, యూత్ కన్వీనర్ ప్రవీణ్, మహిళా ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

సీసీఐ ద్వారా పత్తి కొనుగోళ్లు చేపట్టాలి

క్వింటాల్‌కు రూ.10 వేల మద్దతు ధర కల్పించాలి

తుడుం దెబ్బ మండల అధ్యక్షుడు పంద్రం సురేష్ డిమాండ్

ఆసిఫాబాద్ నవంబర్ 21 ప్రజా జ్యోతి పత్తి రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం వెంటనే స్పందించి, భారత పత్తి సంస్థ (సీసీఐ) ద్వారా పత్తి కొనుగోళ్లు ప్రారంభించాలని తుడుం దెబ్బ వాంకిడి మండల అధ్యక్షుడు, సోనాపూర్ సర్పంచ్ పంద్రం సురేష్ డిమాండ్ చేశారు. క్వింటాల్ పత్తికి రూ.10 వేల మద్దతు ధర కల్పించి కొనుగోలు చేయాలని కోరారు.వాంకిడి మండల కేంద్రంలో తుడుం దెబ్బ నాయకులు నిర్వహించిన అత్యవసర సమావేశంలో ఆయన మాట్లాడారు. కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో సుమారు 3.70 లక్షల ఎకరాల్లో పత్తి సాగు చేస్తున్నారని, ఈ ఏడాది 25 నుంచి 30 లక్షల క్వింటాళ్ల దిగుబడి వచ్చే అవకాశం ఉందని తెలిపారు. ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధర క్వింటాల్‌కు రూ.8,660 కాగా, ప్రైవేట్ వ్యాపారులు రూ.8,800 నుంచి రూ.9,000 వరకు మాత్రమే కొనుగోలు చేస్తున్నారని పేర్కొన్నారు. దీంతో రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.అకాల వర్షాల భయంతో రైతులు ప్రైవేట్ కాంటాల్లో తక్కువ ధరకు పత్తి విక్రయించాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. కొంతమంది ప్రైవేట్ వ్యాపారులు ఆదివాసీ రైతులను లక్ష్యంగా చేసుకుని తూకంలో మోసాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. జిల్లా అధికారులు వెంటనే స్పందించి పత్తి కొనుగోలు కేంద్రాలను, కాంటాలను తనిఖీ చేసి రైతులకు న్యాయం చేయాలని కోరారు.ప్రభుత్వం రైతుల సమస్యలను పరిష్కరించకపోతే రైతులతో కలిసి భారీ ధర్నాలు, ఆందోళన కార్యక్రమాలు చేపడతామని



హెచ్చరించారు.ఈ సమావేశంలో తుడుం దెబ్బ వ్యవస్థాపకుడు, ఐటీడీఏ మాజీ చైర్మన్ సోయం భీమ్ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి పెందోర్ మారుతి, మండల ఉపాధ్యక్షులు గుండి రాజయ్య, ఆత్రం జగన్నాథరావు, తదితరులు పాల్గొన్నారు.

సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు సీఎం పీఎఫ్ చిట్టీలు ఇవ్వాలి

ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ. వెంకన్న



మంచిర్యాల, నవంబర్ 21 (ప్రజాజ్యోతి): సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సీఎంపీఎఫ్ ఖాతాల పూర్తి వివరాలు వెంటనే వెల్లడించాలని, సమస్యల పరిష్కారం కోసం గోదావరిఖనిలోని సీఎంపీఎఫ్ కార్యాలయ ముట్టడికి కార్మికులు సిద్ధం కావాలని సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్‌టీయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ. వెంకన్న పిలుపునిచ్చారు. వద్ద యూనియన్ ఆధ్వర్యంలో శనివారం ఆర్జీ-3 ఓసీపీ-1 లో నిర్వహించిన గేట్ మీటింగ్‌లో ఆయన పాల్గొని మాట్లాడారు. గత ఐదేళ్లుగా కాంట్రాక్టు కార్మికులకు సీఎంపీఎఫ్‌కు సంబంధించిన పూర్తి లెక్కలు చూపించడం లేదని, ఖాతాలను ఆన్‌లైన్‌లో అందుబాటులోకి తీసుకురావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పదవీ విరమణ పొందిన కార్మికులకు వారి సొమ్మును సకాలంలో చెల్లించడం లేదని, కార్మికుల వేతనాల నుంచి రికవరీ చేసిన పెన్షన్ సొమ్ముకు అనుగుణంగా పెన్షన్ అమలు చేయడం లేదని విమర్శించారు. కార్మికులు రుణాల కోసం దరఖాస్తు చేసుకున్నా మంజూరు చేయడం లేదని, సీఎంపీఎఫ్ రికార్డుల్లో ఇంటి పేర్లు, ఖాతా నంబర్లలో ఉన్న తప్పులను సరిచేయడం లేదన్నారు. విధి నిర్వహణలో లేదా ఇతర కారణాలతో మరణించిన కార్మికుల నామినీలకు పెన్షన్ అందించడం లేదన్నారు. ఈ సమస్యలన్నింటినీ తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. భూపాలపల్లి, రామగుండం, బెల్లంపల్లి రీజియన్లతో పాటు సింగరేణి వ్యాప్తంగా ఉన్న కాంట్రాక్టు కార్మికులంతా ఐక్యంగా ఉద్యమంలో పాల్గొని సీఎంపీఎఫ్ కార్యాలయ ముట్టడిని విజయవంతం చేయాలని వెంకన్న పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పి. రమేష్, పి. రాజనర్, వెంకటస్వామి, సంపత్, ఇమామ్, శ్రీనివాస్, అంజమ్మ తదితరులు పాల్గొన్నారు.

కాపర్ వైర్ చోరి... నిలిచిన బీఎస్ ఎన్ఎల్ సేవలు



జన్నారం,నవంబర్21(ప్రజాజ్యోతి) జన్నారం మండల కేంద్రంలోని బిఎస్ఎన్ఎల్ టెలిఫోన్ ఎక్స్చేంజ్ కార్యాలయంలో కాపర్ వైర్ చోరికి గురికావడంతో బీఎస్ఎన్ఎల్ సేవలు ఎకంగా 12 గంటలు నిలిచిపోయాయి. శుక్రవారం రాత్రి జన్నారం మండల కేంద్రంలోని బీఎస్ఎన్ఎల్ టెలిఫోన్ ఎక్సేంజీ ఆఫీస్ లో గుర్తుతెలియని వ్యక్తులు చొరబడి బ్యాటరీలకు కనెక్షన్ ఉన్న కాపర్ వైర్ ను ఎత్తికెళ్లి పోవడంతో ఒక్క సారిగా మండలం మొత్తంలో బీఎస్ఎన్ఎల్ సేవలు నిలిచిపోయాయి. మండల మొత్తంలో ఉన్న 3 వేల మంది మొబైల్ వినియోగదారులతో పాటు 270 ప్రభుత్వ,ప్రైవేట్ కార్యాలయాల్లో ఇంటర్నెట్ సేవలు నిలిచిపోయాయి. శనివారం మధ్యాహ్నం వరకు ఇంటర్నెట్ లేకపోవడంతో వినియోగదారులు ఇబ్బందులుపడ్డారు. విషయం తెలియగానే బీఎస్ఎన్ఎల్ మంచిర్యాల డీఈ దాసరి ప్రకాశ్, లక్సెట్టిపేట జేటీఓ కొత్త రాజేశ్, ఆఫీస్ కు చేరుకొని పునరుద్దరణ పనులు చేపట్టి ఇంటర్నెట్ సేవలు యదావిధిగా అందించారు. దొంగతంకు గురైన కాపర్ వైర్ల విలువ సుమారు రూ.40 వేల వరకు ఉంటుందని ఆఫీసర్లు పేర్కొన్నారు.

విద్యార్థుల్లో వెల్లివిరిసిన ఆంగ్ల భాషా ప్రతిభ

--నేరడిగొండ జడ్పీహెచ్ఎస్‌లో ఘనంగా మండల స్థాయి పోటీలు



నేరడిగొండ, నవంబర్ 21 (ప్రజాజ్యోతి): మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం మండల స్థాయి ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో డీఈవో & టీఈడీఈడీ పోటీలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లావుడ్య పద్మ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం అత్యంత విజయవంతంగా జరిగింది. మండలంలోని వివిధ పాఠశాలల నుంచి విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరై పోటీల్లో ఉత్సాహంగా పాల్గొంటూ తమ ప్రతిభను చాటుకున్నారు. విద్యార్థుల్లో ఆంగ్ల భాషా నైపుణ్యాలను పెంపొందించడం, సృజనాత్మకతను వెలికితీయడం, ఆత్మవిశ్వాసాన్ని నింపడమే లక్ష్యంగా ఈ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమ నిర్వహణలో ఆంగ్ల ఉపాధ్యాయులు సుమన్, జాదవ్ సుభాష్ నాయక్, గంగా సింగ్, ఆనంద్‌లతో పాటు మండలంలోని వివిధ పాఠశాలల ఆంగ్ల ఉపాధ్యాయులు చురుకుగా పాల్గొని సహకరించారు. అనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేసి అభినందించారు. ప్రధానోపాధ్యాయురాలు లావుడ్య పద్మ ప్రోత్సాహం, ఉపాధ్యాయుల సమన్వయంతో కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

వ్యాపారులు, కొనుగోలుదారులకు ఇబ్బందులు లేకుండా చర్యలు

మార్కెట్ ఏర్పాట్లను పర్యవేక్షించిన సర్పంచ్ పోచయ్య



ఆసిఫాబాద్, నవంబర్ 21, ప్రజాజ్యోతి రాజంపేట గ్రామపంచాయతీ పరిధిలోని జూబ్లీ మార్కెట్ ఎదుట నిర్వహిస్తున్న మేకల మార్కెట్‌కు వచ్చే వ్యాపారులు, కొనుగోలుదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో అవసరమైన మౌలిక వసతులు కల్పించారు. మార్కెట్‌కు వచ్చే వారికి సౌకర్యాలు అందుబాటులో ఉండేలా ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టారు.ఈ సందర్భంగా మార్కెట్‌లో చేసిన ఏర్పాట్లను సర్పంచ్ బుర్సా పోచయ్య, వార్డు సభ్యుడు గులాం జవీద్ పరిశీలించి పర్యవేక్షించారు. పంచాయతీ కార్యదర్శి జె. సాయికృష్ణ, జూనియర్ అసిస్టెంట్ సంతోష్ కుమార్, బిల్ కలెక్టర్ నాగేంద్ర మార్కెట్ నిర్వహణ ఏర్పాట్లను సమీక్షించారు. వ్యాపారులు, కొనుగోలుదారులకు అసౌకర్యం కలగకుండా మార్కెట్‌ను క్రమబద్ధంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వారు తెలిపారు.

ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి టీఎన్జీవో సంఘం ఎల్లవేళలా కృషి చేస్తుంది

టీఎన్జీవో మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు గడియారం శ్రీహరి

ట్రెజరీ, పే అండ్ అకౌంట్స్ శాఖల్లో టీఎన్జీవో సభ్యత్వ నమోదు 30 మంది నాన్ గెజిటెడ్ ఉద్యోగుల చేరిక



మంచిర్యాల, నవంబర్ 21 (ప్రజాజ్యోతి): ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి టీఎన్జీవో సంఘం ఎల్లవేళలా కృషి చేస్తుందని టీఎన్జీవో మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు గడియారం శ్రీహరి స్పష్టం చేశారు . జిల్లా ట్రెజరీ కార్యాలయం, జిల్లా పే అండ్ అకౌంట్స్ కార్యాలయంలో టీఎన్జీవో సభ్యత్వ నమోదు కార్యక్రమంను శనివారం నిర్వహించారు. టీఎన్జీవో మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు గడియారం శ్రీహరి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆయా శాఖల్లో పనిచేస్తున్న 30 మంది నాన్ గెజిటెడ్ ఉద్యోగులు సంఘంలో సభ్యత్వం స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు గడియారం శ్రీహరి మాట్లాడుతూ, ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి టీఎన్జీవో సంఘం ఎల్లవేళలా కృషి చేస్తుందని, మంచిర్యాల జిల్లాలో మిగిలిన యూనిట్లలోనూ త్వరలోనే సభ్యత్వ నమోదు ప్రక్రియను పూర్తి చేసి రాష్ట్రంలోనే జిల్లాను మొదటి స్థానంలో నిలిపేందుకు కృషి చేస్తామన్నారు. ఉద్యోగ సంఘాల ఐక్యతతో మంచిర్యాల జిల్లాను రాష్ట్రానికే ఆదర్శంగా తీర్చిదిద్దాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో జిల్లా కార్యదర్శి బొడ్డు శ్రావణ్, కేంద్ర సంఘం కార్యదర్శి పొన్న మల్లయ్య, అసోసియేట్ అధ్యక్షుడు శ్రీపతి బాపురావు, ఉపాధ్యక్షులు రాంకుమార్, తిరుపతి, సంయుక్త కార్యదర్శి సునీత, ప్రచార కార్యదర్శి యూసుఫ్, మంచిర్యాల యూనిట్ అధ్యక్షుడు నాగుల గోపాల్, కార్యదర్శి అజయ్‌తో పాటు ట్రెజరీ, పే అండ్ అకౌంట్స్ శాఖల ఉద్యోగులు పాల్గొన్నారు.

కార్మికుల సంక్షేమానికి బడ్జెట్‌లో పెద్దపీట వేయాలి

కనీస ఈపీఎఫ్ పింఛను రూ.7,500కు పెంచాలి.. గ్రాట్యుటీ పరిమితి రూ.40 లక్షలు చేయాలి

2027--28 కేంద్ర బడ్జెట్‌కు బీఎంఎస్ అఖిల భారత ప్రధాన కార్యదర్శి సురేంద్ర పాండే లేఖ

ప్రభుత్వ రంగ పరిశ్రమల పునరుద్ధరణకు ప్రత్యేక ప్రణాళిక కోరుతూ ప్రతిపాదనలు

మంచిర్యాల, 21, నవంబర్ (ప్రజాజ్యోతి): దేశంలోని కార్మికులు, ఉద్యోగులు, పింఛనుదారులు, అసంఘటిత రంగ కార్మికుల సంక్షేమానికి 2027--28 కేంద్ర బడ్జెట్‌లో ప్రత్యేక కేటాయింపులు చేయాలని భారతీయ మజ్దూర్ సంఘ్ (బీఎంఎస్) అఖిల భారత ప్రధాన కార్యదర్శి సురేంద్ర పాండే కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాశారు. రానున్న కేంద్ర బడ్జెట్‌లో కార్మికుల సామాజిక భద్రతకు ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు, కనీస పింఛను పెంపు, గ్రాట్యుటీ పరిమితి పెంపు, ఖాళీ ఉద్యోగాల భర్తీ, ప్రభుత్వ రంగ పరిశ్రమల పున రుద్ధరణ, చేనేత, పవర్‌లూమ్, వస్త్ర పరిశ్రమల అభివృద్ధికి చర్యలు చేపట్టాలని ఆయన తన లేఖలో పలు కీలక ప్రతిపాదనలు చేశారు.

కనీస పింఛను రూ.7,500 లకు పెంచాలి


ప్రస్తుతం నెలకు రూ.1,000గా ఉన్న ఈపీఎఫ్ పింఛనును కనీసం రూ.7,500కు పెంచాలని, దానిని కరువు భత్యం (డీఏ)తో అనుసంధానం చేయాలని సురేంద్ర పాండే కోరారు. పింఛనుదారులకు ఆయుష్మాన్ భారత్ పథకం ద్వారా ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించాలని సూచించారు. ఈపీఎఫ్ వేతన పరిమితిని రూ.15 వేల నుంచి రూ.25 వేలకు పెంచడంతో పాటు, పింఛను వ్యవస్థకు ప్రభుత్వ వాటాను పెంచాలని ప్రతిపాదించారు. గరిష్ట గ్రాట్యుటీ పరిమితిని రూ.20 లక్షల నుంచి రూ.40 లక్షలకు పెంచాలని కోరారు.

వృద్ధాప్య పింఛన్ల పెంపునకు ప్రతిపాదన

ఇందిరాగాంధీ జాతీయ వృద్ధాప్య పింఛను పథకం కింద 60 నుంచి 79 ఏళ్ల వయసున్న లబ్ధిదారులకు ప్రస్తుతం అందుతున్న రూ.200 పింఛనును రూ.500కు, 80 ఏళ్లు పైబడిన వారికి రూ.500 నుంచి రూ.1,000కు పెంచాలని, అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులు, ఆశా కార్యకర్తలు, మధ్యాహ్న భోజన పథకం సిబ్బంది నెలవారీ గౌరవ వేతనాలను పెంచాలని, వారి సేవలకు తగిన గుర్తింపు, ఆర్థిక భద్రత కల్పించాలని కోరారు.

నష్టాల్లో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను ఆదుకోవాలి

ప్రభుత్వ రంగ పరిశ్రమలు ఎదుర్కొంటున్న ఆర్థిక, నిర్వహణ సమస్యలను లేఖలో సురేంద్ర పాండే ప్రత్యేకంగా ప్రస్తావించారు. హెచ్‌ఈసీ రాంచీ, ఎన్‌టీసీ, హెచ్‌ఎంటీ, ఐడీపీఎల్, హిందుస్థాన్ కేబుల్స్, హైదరాబాద్‌లోని ప్రాగా టూల్స్, ఇండియన్ నేషనల్ జూట్ వంటి సంస్థల పునరుద్ధరణకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని కోరారు. విలువైన భూములు, మౌలిక వనరులు ఉన్నప్పటికీ అనేక సంస్థలు నిరుపయోగంగా మారుతున్న నేపథ్యంలో వాటిని తిరిగి




కార్యాచరణలోకి తీసుకురావాలని, తద్వారా పారిశ్రామిక కార్యకలాపాలు, కార్మికుల ఉపాధిని కాపాడాలని సూచించారు.

చేనేత, పవర్‌లూమ్ రంగాలకు ప్రోత్సాహం

చేనేత రంగాన్ని బలోపేతం చేసేందుకు గతంలో అమలైన రాయితీ పథకాలను తిరిగి ప్రారంభించాలని కోరారు. ప్రభుత్వ శాఖలు చేనేత సహకార సంఘాల నుంచి బెడ్‌షీట్లు, టవల్స్, ధోవతులు వంటి ఉత్పత్తులను కొనుగోలు చేయాలని, నేత కార్మికుల కోసం ప్రత్యేక కాలనీలు, ఉమ్మడి వర్క్‌షాపులు ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. పవర్‌లూమ్ పరిశ్రమలను చిన్న, మధ్య, భారీ పరిశ్రమలుగా వర్గీకరించి చిన్న యూనిట్లకు రాయితీ విద్యుత్, ముడి సరుకులు, జాక్వర్డ్ యంత్రాలు, బ్యాంకు రుణాలు అందించాలని కోరారు. ఆరు కంటే తక్కువ మగ్గాలు ఉన్న యూనిట్లను చిన్న పరిశ్రమలుగా గుర్తించి విద్యుత్ ఛార్జీల నుంచి మినహాయింపు కల్పించాలని సూచించారు. కార్మికులే మగ్గాల యజమానులుగా, స్వయం ఉపాధి పారిశ్రామికవేత్తలుగా ఎదిగేందుకు షెడ్ల నిర్మాణం, కొత్త మగ్గాల కొనుగోలుకు ప్రభుత్వ సహాయం అందించాలన్నారు .

వస్త్ర పరిశ్రమకు ప్రత్యేక విధానం అవసరం

దేశీయ వస్త్ర తయారీదారులను, ముఖ్యంగా సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలను అన్యాయమైన దిగుమతుల పోటీ నుంచి రక్షించాలని సురేంద్ర పాండే కోరారు. ఆధునిక మౌలిక సదుపాయాలు, రవాణా, మార్కెటింగ్ సౌకర్యాలతో వస్త్ర తయారీ క్లస్టర్లను అభివృద్ధి చేయాలని సూచించారు. తిరుపూర్, సూరత్, లుధియానా, పానిపట్, అహ్మదాబాద్, బెంగళూరు వంటి పారిశ్రామిక కేంద్రాల్లో వలస కార్మికుల కోసం ప్రత్యేక సంక్షేమ



కేంద్రాలు ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. ఈ కేంద్రాల్లో సరసమైన గృహవసతి, పరిశుభ్రమైన ఆహారం, తాగునీరు, పిల్లల సంరక్షణ కేంద్రాలు, ప్రమాద బీమా, అత్యవసర సహాయం, బహుభాషా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థలను అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. ప్రభుత్వ సహకారం, యజమానుల విరాళాలతో ప్రత్యేక వలస కార్మికుల సంక్షేమ నిధిని ఏర్పాటు చేయాలని సూచించారు.

ఖాళీ శాశ్వత ఉద్యోగాలను భర్తీ చేయాలి

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ శాఖలు, స్థానిక సంస్థలు, ప్రభుత్వ రంగ సంస్థలు, ప్రైవేటు రంగాల్లో ఖాళీగా ఉన్న శాశ్వత ఉద్యోగాలను భర్తీ చేయాలని కోరారు. కాంట్రాక్టు, తాత్కాలిక ఉద్యోగ నియామకాల విధానాన్ని తగ్గించి, క్రమబద్ధమైన నియామక ప్రక్రియను చేపట్టాలని సూచించారు. ఉద్యోగ కల్పనకు బడ్జెట్‌లో ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు ఆదాయపు పన్ను మినహాయింపు పరిమితిని పెంచాలని కూడా ప్రతిపాదించారు.

కార్మికుల భవిష్యత్తుకు భరోసా కల్పించాలి

కార్మికులు, ఉద్యోగులు, పింఛనుదారులు, అసంఘటిత రంగ కార్మికుల జీవన ప్రమాణాలను మెరుగుపరచడం, సామాజిక భద్రతను బలోపేతం చేయడం, ప్రభుత్వ రంగ పరిశ్రమలకు పునరుజ్జీవం కల్పించడం, దేశీయ తయారీ రంగాన్ని ప్రోత్సహించడం వంటి అంశాలకు రానున్న కేంద్ర బడ్జెట్‌లో తగిన ప్రాధాన్యత కల్పించాలని సురేంద్ర పాండే తన లేఖ ద్వారా కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కార్మిక వర్గాల దీర్ఘకాలిక సమస్యలకు పరిష్కారం చూపేలా బడ్జెట్ రూపకల్పన జరగాలని ఆయన తన ప్రతిపాదనల్లో బీఎంఎస్ ప్రధాన కార్యదర్శి స్పష్టం చేశారు.

భారీగా తరలి వచ్చిన భక్తులు సత్యదేవుని సన్నిధిలో 484 వ్రతాలు

దండేపల్లి,నవంబర్ 21(ప్రజాజ్యోతి): కార్తీక శుద్ధద్వాదశి శనివారం పర్వదినాన్ని పురస్కరించుకొని మంచిర్యాల జిల్లా దండేపల్లి మండలం గూడెం గుట్టపై కొలువైన శ్రీ సత్యనారాయణ స్వామి దేవస్థానం భక్తులతో కిటకిటలాడింది. శుక్రవారం ఉదయం నుంచే జిల్లాలోని వివిధ ప్రాంతాలతో పాటు సుదూర జిల్లాల నుంచి భక్తులు భారీ సంఖ్యలో తరలిరావడంతో ఆలయ ప్రాంగణం గోవింద నామస్మరణతో మారుమోగింది.

వ్రతాలు, కార్తీక దీపారాధనలు

ఏకాదశిని పురస్కరించుకొని ఆలయంలో 484 మంది దంపతులు సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు ఆచరించారు. మహిళలు ఆలయ ప్రాంగణంలో భక్తిశ్రద్ధలతో కార్తీక దీపాలు వెలిగించి, దామోదర దీపదానాలు సమర్పించారు.

భక్తులకు విస్తృత ఏర్పాట్లు:

భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ఆలయ కార్యనిర్వహణాధికారి (ఈవో) ఎస్. శ్రీనివాస్ ఆధ్వర్యంలో దేవస్థానం అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. దర్శనానికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా క్యూలైన్లు ఏర్పాటు చేయడంతో పాటు తాగునీటి వసతి కల్పించారు. వాహనాల రద్దీని నియంత్రిస్తూ, భక్తుల కోసం లడ్డూ, పులిహోర ప్రసాదాలను విక్రయించారు. స్వామివారిని దర్శించుకున్న భక్తులందరికీ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.



ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకంతో ప్రతి కుటుంబానికి సామాజిక భద్రత





జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య

మంచిర్యాల , 21, నవంబర్ (ప్రజాజ్యోతి): ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ద్వారా ప్రతి కుటుంబానికి సామాజిక భద్రత, ఆర్థిక భరోసా కల్పించడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. జిల్లాలోని మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 32వ వార్డులో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అన్వేష్, మేయర్ ధర్ని మధుకర్ లతో కలిసి ఇందిరమ్మ భీమా యోజన ప్రత్యేక శిబిరాన్ని శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం అర్హులైన పేద కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పించాలనే ఉద్దేశంతో ఇందిరమ్మ కుటుంబ జీవిత భీమా పథకాన్ని అమలు చేస్తుందని, రేషన్ కార్డులు కలిగిన అర్హులైన కుటుంబాలు ఈ ప్రత్యేక శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ పథకం క్రింద కుటుంబ పెద్ద మరణించిన సందర్భంలో నామినీకి 5 లక్షల రూపాయల భీమా పరిహారం అందించే అవకాశం ఉంటుందని, పథకానికి సంబంధించిన ఇతర ప్రయోజనాలు అర్హత నిబంధనల ప్రకారం లబ్ధిదారులకు అందుతాయని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరూ శిబిరానికి హాజరై తమ వివరాలను నమోదు చేసుకోవాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలను వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం వేడుకలు



జన్నారం,నవంబర్21(ప్రజాజ్యోతి)జన్నారం మండలంలో ప్రపంచ మత్స్యకారుల దినోత్సవాన్ని శనివారం రోజున గంగపుత్రులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చెరువులు, కుంటలు, నదులు, జలాశయాలే జీవనాధారంగా తరతరాలుగా చేపల వేట వృత్తిని కొనసాగిస్తున్న సంప్రదాయ గంగపుత్రులు, గుండ్ల బెస్తల జీవన విధానం ప్రత్యేకమైనది. ప్రకృతితో మమేకమై, నీటి ప్రవాహాలు, చేపల కదలికలు, వాతావరణ పరిస్థితులను అంచనా వేస్తూ చేపల వేట సాగించడం వీరి వృత్తి నైపుణ్యానికి నిదర్శనం అని వారు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వాలు సంప్రదాయ మత్స్యకారులను తెలంగాణ ఏర్పాటు అయిన నాటి నుండి గుర్తించకపోగా ఇతర కులస్తులకు సొసైటీలు చేస్తూ అసలైన గంగపుత్రుల జీవనోపాధిని కొల్లగొట్టుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఓట్ల కోసం ప్రాధాన్యత ఇస్తు మా కులవృత్తిని దోపిడీ చేసే విధంగా జరగడం చాలా బాధాకరం అలాగే చాలా చెరువులు, కుంటలు కబ్జాకు గురవుతున్నాయని ప్రభుత్వం, అధికారులు కఠినంగా వ్యవహరించాలని వారు డిమాండ్ చేశారు ప్రాచీన కాలం నుంచి గంగపుత్రులు, గుండ్ల బెస్తలు తమ పూర్వీకుల నుంచి నేర్చుకున్న చేపల వేట పద్ధతులను నేటికీ కొనసాగిస్తున్నారు. వలలు, తెప్పలు, పడవలు, సంప్రదాయ చేపల వేట పరికరాలను ఉపయోగిస్తూ చెరువులు, నదులు, జలాశయాల్లో చేపల వేట సాగిస్తుంటారు. నీటిలో చేపల సంచారం గుర్తించడం, సరైన సమయంలో వల వేయడం, చేపలను సురక్షితంగా ఒడ్డుకు చేర్చడం వంటి అంశాల్లో వీరికి అపారమైన అనుభవం ఉంటుంది. మత్స్యకారుల జీవితం ఎంతో కష్టసాధ్యమైనది. తెల్లవారుజామునే చేపల వేటకు బయలుదేరి, ఎండ, వాన, చలి వంటి ప్రకృతి పరిస్థితులను ఎదుర్కొంటూ కుటుంబ పోషణ కోసం శ్రమిస్తుంటారు. వారి శ్రమ కేవలం కుటుంబ జీవనోపాధికే పరిమితం కాకుండా, ప్రజలకు పోషకాహారమైన చేపలను అందిస్తూ గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు కూడా తోడ్పడుతుంది.ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా సంప్రదాయ గంగపుత్రులు, గుండ్ల బెస్తల చేపల వేట పద్ధతులను, వారి వృత్తి నైపుణ్యాన్ని, సంస్కృతి సంప్రదాయాలను గుర్తించి గౌరవించాల్సిన అవసరం ఉంది. ఆధునిక కాలంలో మత్స్యకార వృత్తి ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించి, వారి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించి, యువతకు ఈ సంప్రదాయ వృత్తిపై అవగాహన కల్పించాలి. గంగపుత్రుల సంప్రదాయం మన సంస్కృతికి ప్రతీక... వారి చేపల వేట మన గ్రామీణ జీవనానికి జీవనాడి... వారి శ్రమకు గౌరవం, వారి కుటుంబాలకు సంక్షేమం, వారి వృత్తికి భవిష్యత్తు కల్పించడం ప్రభుత్వం బాధ్యత అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో గంగపుత్ర నాయకులు కల్లెడ నరసయ్య కల్లెడ భూమయ్య గుమ్ముల లింగయ్య కల్లెడ పెద్ద భూమయ్య నాగుల మల్లయ్య పల్లికొండ నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

చెన్నూరులో కోతుల బెడద నుంచి ప్రజలను కాపాడాలి

ఆరు లక్షల ఖర్చుపై సమగ్ర విచారణ జరిపించాలి



మంచిర్యాల/చెన్నూర్ , 21, నవంబర్ (ప్రజాజ్యోతి): చెన్నూరు మున్సిపాలిటీలో కోతుల బెడద నుంచి ప్రజలకు విముక్తి కల్పించాలని కోరుతూ మున్సిపాలిటీ 16వ వార్డు బేతాళవాడకు చెందిన రేవెల్లి మహేష్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శనివారం మంచిర్యాల మంచిర్యాల జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. చెన్నూరు మున్సిపాలిటీ పరిధిలో కోతుల బెడద తీవ్రంగా పెరిగి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వినతిపత్రంలో తెలిపారు . గత మార్చి, ఏప్రిల్ నెలల్లో మున్సిపాలిటీ జనరల్ ఫండ్ నుంచి రూ. 6 లక్షలు వెచ్చించి కోతులను పట్టించేందుకు చర్యలు చేపట్టినట్లు ప్రకటించినప్పటికీ, అవి నామమాత్రంగానే మిగిలిపోయాయని ఆరోపించారు. ప్రస్తుతం పట్టణంలోని పాఠశాల విద్యార్థులు, దేవాలయాలకు వచ్చే భక్తులు, కూరగాయల మార్కెట్‌కు వెళ్లే ప్రజలు, ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులు, రైతులు, పండ్లు, కిరాణా దుకాణాల వ్యాపారులు కోతుల బెడదతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఇప్పటివరకు కోతుల దాడుల్లో సుమారు 20 నుంచి 30 మంది ప్రజలు గాయపడినట్లు పేర్కొన్నారు. ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారిన ఈ సమస్యపై అధికారులు తక్షణమే స్పందించాలని కోరారు. మున్సిపాలిటీ జనరల్ ఫండ్ నుంచి ఖర్చు చేసిన రూ. 6 లక్షలపై సమగ్ర విచారణ జరిపించి, కోతుల నియంత్రణకు శాశ్వత చర్యలు చేపట్టి చెన్నూరు పట్టణ ప్రజలను కోతుల బెడద నుంచి కాపాడాలని కలెక్టర్‌ను రేవెల్లి మహేష్ కోరారు.

విధి నిర్వహణలో మృతి చెందిన గిగ్ వర్కర్ల కుటుంబాలకు ఆర్థిక భరోసా

బాధిత కుటుంబాలకు చెక్కులు అందజేసిన మంత్రి వివేక్ వెంకటస్వామి



చెన్నూరు నియోజకవర్గం, నవంబర్ 21 (ప్రజాజ్యోతి):విధి నిర్వహణలో ప్రమాదవశాత్తు ప్రాణాలు కోల్పోయిన గిగ్, ప్లాట్‌ఫామ్ వర్కర్ల కుటుంబాలకు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి ఆర్థిక సహాయం అందజేసి అండగా నిలిచారు. ఇటీవల మృతి చెందిన స్విగ్గీ డెలివరీ వర్కర్ వల్లూరి సందీప్ కుటుంబానికి, ఉబర్ డ్రైవర్ అలుగోలా శ్యామ్ కుటుంబానికి మంత్రి ఆర్థిక సహాయం చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని, కార్మికుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని మంత్రి భరోసా కల్పించారు.గిగ్, ప్లాట్‌ఫామ్ వర్కర్లు కుటుంబాల జీవనోపాధి కోసం ప్రతిరోజూ ఎంతో శ్రమిస్తూ విధులు నిర్వహిస్తున్నారని, ఈ క్రమంలో ప్రమాదాల బారిన పడి ప్రాణాలు కోల్పోతున్న వారి కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు.కార్మికుల సంక్షేమం, వారి కుటుంబాల భద్రతకు తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న చర్యలు ప్రశంసనీయమని ఈ సందర్భంగా పలువురు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గిగ్ అండ్ ప్లాట్‌ఫామ్ వర్కర్స్ యూనియన్ (ఏ+ఐఖి) వ్యవస్థాపక అధ్యక్షుడు షేక్ సలావుద్దీన్ పాల్గొన్నారు.

నూతన వధూవరులకు రాష్ట్ర మున్నూరు కాపు సంఘం నాయకుల ఆశీస్సులు

మున్నూరు కాపు రాష్ట్ర అధ్యక్షుడికి అశ్వాపూర్‌లో ఘన సన్మానం



మంచిర్యాల , 21, నవంబర్ (ప్రజాజ్యోతి): మంచిర్యాల వాసి మున్నూరు కాపు రాష్ట్ర ఉపాధ్యక్షులు తోట శ్రీనివాస్ పటేల్ కుమారుని వివాహ వేడుక పినపాక నియోజకవర్గంలోని మాను గూరులో ఘనంగా జరిగింది. ఈ వివాహ వేడుకకు మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు సర్దార్ పుట్టం పురుషోత్తం రావు పటేల్ ముఖ్య అతిథిగా హాజరై నూతన వధూవరులు తోట ప్రమోద్ పటేల్, హర్షితలను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి దేవుళ్ల అరుణ్ పటేల్, సంయుక్త కార్యదర్శి బాపట్ల మురళి పటేల్, రాష్ట్ర యువజన ఉపాధ్యక్షులు స్వామి వివేక్ పటేల్ తదితర రాష్ట్రస్థాయి నాయకులతో పాటు స్థానిక మున్నూరు కాపు సంఘం నాయకులు పాల్గొని నూతన జంటకు శుభాకాంక్షలు తెలిపారు. మానుగూరు లో జరిగే వివాహ వేడుకకు వెళుతున్న సందర్భంగా అశ్వాపూర్ మండల కేంద్రంలో మున్నూరు కాపు సంఘం నాయకులు రాష్ట్ర అధ్యక్షులు సర్దార్ పుట్టం పురుషోత్తం రావు పటేల్‌ను ఘనంగా సన్మానించారు. పూలమాలలు, శాలువాలతో ఆత్మీయంగా సత్కరించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి దేవుళ్ల అరుణ్ పటేల్, సంయుక్త కార్యదర్శి బాపట్ల మురళి పటేల్, రాష్ట్ర యువజన ఉపాధ్యక్షులు స్వామి వివేక్ పటేల్‌తో పాటు స్థానిక మున్నూరు కాపు నాయకులు తోట రామచందర్ రావు, సుంకర సురేందర్, ఆశా శ్రీనివాస్ రావు, మాజీ ఎంపీపీ ఊస అనిల్, ఎల్. కొండల్ రావు తదితరులు పాల్గొన్నారు.

కంది శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయాన్ని సందర్శించిన సుదర్శన్ రెడ్డి



ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 21,(ప్రజా జ్యోతి) చేయూత పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొనేందు కు ఆదిలాబాద్ జిల్లాకు వి చ్చేసిన రాష్ట్ర ప్రభుత్వ సల హాదారు పొద్దుటూరి సుద ర్శన్ రెడ్డికి ఆదిలాబాద్ కాం గ్రెస్ పార్టీ అసంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి ఘన స్వాగతం పలికారు. శనివా రం ఎస్టీయూ భవన్ లో కా ర్యక్రమం అనంతరం సుద ర్శన్ రెడ్డి తో పాటు ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందన్ తో పాటు ప లువురు కాంగ్రెస్ సీనియర్ నాయకులు కంది శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయా న్ని సందర్శించారు. వారికి కంది శ్రీనివాస రెడ్డి శ్రేణుల తో కలిసి పుష్పగుచ్ఛ మందించి ఘన స్వాగతం పలికా రు. శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జి ల్లాలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు , పార్టీ కౌన్సిలర్లు, మం డల అధ్యక్షులు, సర్పంచులు, కార్యకర్తలు తదితరు లు పాల్గొన్నారు.

ఇందిరమ్మ బీమాతో కుటుంబాలకు భరోసా

నార్లాపూర్‌లో రూ.14.70 కోట్ల అభివృద్ధి పనుల పరిశీలన.



మందమర్రి, నవంబర్ 21(ప్రజాజ్యోతి): మందమర్రి పట్టణంలో ప్రజలకు మెరుగైన సేవలు అందించడంతో పాటు అభివృద్ధి పనులను వేగవంతం చేయడంపై అధికారులు దృష్టి సారించారు. ఈ క్రమంలో మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య శుక్రవారం మందమర్రిలో పర్యటించి పలు కార్యక్రమాలను పరిశీలించారు.మున్సిపాలిటీలోని 19వ వార్డులో ఏర్పాటు చేసిన ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. కేంద్రంలో జరుగుతున్న కార్యకలాపాలను పరిశీలించి, పథకం అమలు తీరుపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. 18 నుంచి 59 ఏళ్ల వయస్సు గల అర్హులకు కుటుంబ జీవిత బీమా సదుపాయం కల్పించే ఈ పథకం ప్రయోజనాలు ప్రజలకు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అర్హులను గుర్తించి, పారదర్శకంగా పథకాన్ని అమలు చేయడంతో పాటు ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని అధికారులకు తెలిపారు.అనంతరం ఆరో వార్డు పరిధిలోని నార్లాపూర్ ప్రాంతంలో పట్టణ మౌలిక సదుపాయాల అభివృద్ధి నిధులతో చేపడుతున్న పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రూ.14.70 కోట్ల అంచనా వ్యయంతో నిర్మిస్తున్న సీసీ రోడ్లు, మురుగు కాలువల పనుల పురోగతిని సమీక్షించారు. పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. నిర్మాణ పనులపై నిరంతరం పర్యవేక్షణ ఉండాలని, నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడవద్దని స్పష్టం చేశారు.ఈ పర్యటనలో మున్సిపల్ కమిషనర్ టి. రాజలింగు, ఉప కార్యనిర్వాహక ఇంజనీర్ బి. సాయి కిరణ్, సహాయ ఇంజనీర్ టి. వినిత్, రెవెన్యూ అధికారి పి. కృష్ణ ప్రసాద్, మేనేజర్ ఈ. రాజేశ్వరి, వార్డు అధికారులు, ఇతర మున్సిపల్ సిబ్బంది, నాయకులు, ప్రజలు, పాల్గొన్నారు.

కార్మికుల సమస్యల పరిష్కారంతో పాటు మహిళా ఉద్యోగుల హక్కులు, సౌకర్యాల కల్పనకు నిరంతరం కృషి

సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) నాయకులు

ఎస్ఆర్పీ-3 మహిళా పిట్ కమిటీ ఎన్నిక ఏకగ్రీవం

మహిళా పిట్ కార్యదర్శిగా నాంపెల్లి స్రవంతి ఎన్నిక



మంచిర్యాల , 21, నవంబర్ (ప్రజాజ్యోతి): కార్మికుల సమస్యల పరిష్కారంతోపాటు మహిళా ఉద్యోగుల హక్కులు, సౌకర్యాల కల్పనకు నిరంతరం కృషి చేస్తున్నట్లు సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) నాయకులు తెలిపారు . మంచిర్యాల జిల్లా సింగరేణి శ్రీరాంపూర్ ఏరియాలోని ఎస్ఆర్పీ-3 గనిలో మహిళా పిట్ కమిటీని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా శ్రీరాంపూర్ పార్టీ కార్యాలయంలో మహిళా కమిటీ జనరల్ బాడీ సమావేశంను నిర్వహించారు. ఈ సమావేశానికి ఏఐటీయూసీ శ్రీరాంపూర్ ఏరియా బ్రాంచ్ కార్యదర్శి షేక్ బాజీ సైదా అధ్యక్షత వహించగా, యూనియన్ డిప్యూటీ జనరల్ సెక్రటరీలు కందికట్ల వీరభద్రయ్య, ముస్కె సమ్మయ్య ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ ఎన్నికల్లో మహిళా పిట్ కార్యదర్శిగా నాంపెల్లి స్రవంతి, అసిస్టెంట్ పిట్ కార్యదర్శులుగా కొంకట సువర్ణ, అయిత అనిత ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) కార్మికుల సమస్యల పరిష్కారంతోపాటు మహిళా ఉద్యోగుల హక్కులు, సౌకర్యాల కల్పనకు నిరంతరం కృషి చేస్తోందన్నారు. ఇందులో భాగంగా అన్ని గనులు, విభాగాల్లో మహిళా ఉద్యోగుల కోసం ప్రత్యేక గదులు, వాష్‌రూమ్‌లు, పిల్లల సంరక్షణ కోసం క్రెచ్ రూమ్‌లను జనరల్ మేనేజర్ కార్యాలయంలో ఏర్పాటు చేయించామని తెలిపారు. ఎస్ఆర్పీ-3 గనిలో ఇప్పటికే మహిళా ఉద్యోగుల కోసం ప్రత్యేక గదులు ఏర్పాటు చేసినప్పటికీ, ప్రస్తుతం మహిళా ఉద్యోగుల సంఖ్య పెరగడంతో అవి సరిపోవడం లేదని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో మహిళా ఉద్యోగుల కోసం విశాలమైన ప్రత్యేక గదిని తక్షణమే నిర్మించాలని, విధులకు ముందు, విధుల అనంతరం విశ్రాంతి తీసుకునేందుకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని యాజమాన్యాన్ని కోరారు. యూనియన్‌కు అనుబంధంగా అన్ని గనులు, విభాగాల్లో పిట్ కమిటీలతోపాటు ఏరియా కమిటీ, మహిళా కేంద్ర కమిటీలను ఏర్పాటు చేసుకుంటూ మహిళా ఉద్యోగుల హక్కులు, సంక్షేమం, సౌకర్యాలే ప్రధాన లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని నాయకులు స్పష్టం చేశారు. అందులో భాగంగానే ఎస్ఆర్పీ-3 మహిళా పిట్ కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సమావేశంలో కాంట్రాక్ట్ కార్మిక సంఘం బెల్లంపల్లి రీజియన్ కార్యదర్శి అఫ్రోజ్ ఖాన్, ఎస్ఆర్పీ-3 పిట్ సహాయ కార్యదర్శి అంబాల రవి, మహిళా నాయకురాళ్లు సునీత, మంజుల, శరణ్య, సాయి శ్రీ, మహేశ్వరి, సంధ్యారాణి, శైలజ, నవ్య, కవిత, రజిత తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ విధానాలపై సంయుక్త కిసాన్ మోర్చా పిలుపు

నవంబర్ 26 న రైతు నిరసనలను జయప్రదం చేయండి

మంచిర్యాల , 21, నవంబర్ (ప్రజాజ్యోతి): కేంద్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా నవంబర్ 26న మంచిర్యాల జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న ధర్నాను రైతులు, కార్మికులు, వ్యవసాయ కూలీలు, ఇతర ప్రజాసంఘాల ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని రైతు సంఘం (ఏఐకేఎస్) జిల్లా కార్యదర్శి కొండు బానేష్, రైతు సంఘం (ఏఐకేఎంఎస్) జిల్లా అధ్యక్షుడు లాల్ కుమార్ పిలుపునిచ్చారు. మంచిర్యాల జిల్లా కేంద్రంలోని మార్క్ భవన్‌లో సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, 2014 ఎన్నికల సందర్భంగా బీజేపీ తన మేనిఫెస్టోలో స్వామినాథన్ కమిషన్ సిఫారసులను అమలు చేస్తామని హామీ ఇచ్చిందని, అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీని అమలు చేయలేదని విమర్శించారు. రెండోసారి అధికారంలోకి వచ్చిన అనంతరం తీసుకొచ్చిన మూడు వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా రైతులు 13 నెలల పాటు ఢిల్లీ సరిహద్దుల్లో ఆందోళన నిర్వహించడంతో కేంద్ర ప్రభుత్వం ఆ చట్టాలను రద్దు చేసిందని గుర్తుచేశారు. 2021 డిసెంబర్ 9న రైతులకు ఇచ్చిన హామీలను ఇప్పటికీ పూర్తిస్థాయిలో అమలు చేయలేదని వారు ఆరోపించారు. రద్దు చేసిన వ్యవసాయ చట్టాలను మరో రూపంలో అమలు చేసే ప్రయత్నంలో భాగంగానే మార్కెట్ చట్టాన్ని తీసుకొస్తూ కార్పొరేట్ సంస్థలకు ప్రయోజనం కలిగించే విధానాలను కేంద్రం అనుసరిస్తోందని విమర్శించారు. మరోవైపు ఎల్‌నినో ప్రభావంతో ఏర్పడిన వర్షాభావ పరిస్థితులు రైతాంగాన్ని తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయని తెలిపారు. తక్కువ వర్షపాతం నమోదవడంతో మంచిర్యాల జిల్లాలో సాగు చేసిన పంటలు ఎండిపోతున్నాయని, ప్రాజెక్టుల నుంచి సాగునీరు అందక రైతులు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కరువు పరిస్థితుల్లో రైతులకు పంట రుణాల వడ్డీ మాఫీ, ఇన్‌పుట్ సబ్సిడీ వంటి సహాయక చర్యలు అందడం లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం 2021 డిసెంబర్ 9న రైతులకు ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేయాలని, రాష్ట్రంలో కరువు ప్రభావంతో నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని, మంచిర్యాల జిల్లాలో నెలకొన్న శాశ్వత సాగునీటి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్ల సాధన కోసం నవంబర్ 26న మంచిర్యాల జిల్లా కేంద్రంలో నిర్వహించే ధర్నాలో రైతులు, కార్మికులు, వ్యవసాయ కూలీలు, ప్రజాసంఘాల నాయకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని వారు కోరారు. ఈ సమావేశంలో రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఇందారపు రాజేష్, ఉపాధ్యక్షుడు దొండ ప్రభాకర్, శ్రీనివాస్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



ఇందిరమ్మ బీమాతో పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా

అర్హులందరూ పథకంలో నమోదు చేసుకోవాలి.. డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క



ఆసిఫాబాద్, నవంబర్ 21ప్రజా జ్యోతి పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించి, ఆపద సమయంలో అండగా నిలవడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని అమలు చేస్తోందని డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క అన్నారు. శనివారం ఆసిఫాబాద్‌లోని డీసీసీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి పథకానికి సంబంధించిన పోస్టర్లు, కరపత్రాలను ఆమె ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సుగుణక్క మాట్లాడుతూ.. కుటుంబానికి ఆధారంగా ఉన్న సంపాదనపరుడు అనుకోని పరిస్థితుల్లో మరణిస్తే ఆ కుటుంబం ఆర్థిక ఇబ్బందుల్లో పడకుండా రూ.5 లక్షల జీవిత బీమా అందించడమే పథకం ప్రధాన ఉద్దేశమన్నారు. భూమి, ఆస్తులు లేని నిరుపేద కుటుంబాలకు సైతం బీమా భరోసా కల్పించాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ పథకాన్ని ప్రవేశపెట్టారని పేర్కొన్నారు.18 నుంచి 59 ఏళ్ల వయసు కలిగిన అర్హులు పథకంలో నమోదు చేసుకోవాలని సూచించారు. కుటుంబంలో ప్రధాన సభ్యుడిగా ఎవరిని ఎంపిక చేసుకోవాలో కుటుంబ సభ్యులే నిర్ణయించుకోవచ్చన్నారు. జిల్లాలోని మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీల్లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కేంద్రాల్లో ఆధార్, రేషన్‌కార్డు, ఫోన్ నంబరుతో పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. రేషన్‌కార్డు లేని అర్హులైన కుటుంబాలను సైతం గుర్తించి పథకంలో చేర్చేందుకు సర్పంచులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షుడు ఉబేద్ బిన్ యహియ (తారిక్), ఆసిఫాబాద్ మండల అధ్యక్షుడు రాపర్తి మురళి, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు రత్నం ఆనంద్, నియోజకవర్గ అధ్యక్షుడు జాడే ప్రసాద్, చిట్ల నారాయణ, సంతోష్, పెంటు, సతీష్, అబ్దుల్, మధు, సత్యనారాయణ, గణేష్, ఆనందరావు, భీమ్‌రావు, జానకిరామ్, రాము తదితరులు పాల్గొన్నారు.

బీసీల జనబేరికి భారీగా తరలిరావాలి

డిసెంబర్ 14, 15 తేదీల్లో ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో సభ

వాల్‌పోస్టర్లను విడుదల చేసిన బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ రూపన రమేష్



ఆసిఫాబాద్ నవంబర్ 21 ప్రజా జ్యోతి ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో డిసెంబర్ 14, 15 తేదీల్లో నిర్వహించనున్న బీసీల జనబేరికి జిల్లాలోని బీసీలంతా పెద్ద ఎత్తున తరలిరావాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ రూపన రమేష్ పిలుపునిచ్చారు. శనివారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో బీసీ సంఘాల నాయకులతో కలిసి జనబేరి వాల్‌పోస్టర్లను ఆయన విడుదల చేశారు.ఈ సందర్భంగా డాక్టర్ రూపన రమేష్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా నిర్వహించనున్న జనగణనలో ఓబీసీలకు ప్రత్యేక కాలమ్‌ను చేర్చి, బీసీల కులగణన చేపట్టాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ఏప్రిల్ 1, 2025న నిర్వహించిన కేంద్ర మంత్రివర్గ సమావేశంలో తదుపరి జనగణనలో కులగణన చేపట్టాలని నిర్ణయించినట్లు గుర్తుచేశారు. అయితే కుటుంబాల వివరాల సేకరణకు సంబంధించి జనవరి 22, 2026న విడుదల చేసిన గెజిట్‌లోని ప్రశ్నావళిలో ఎస్సీ, ఎస్టీ కుటుంబాల వివరాలను అడిగినప్పటికీ, ఓబీసీ కుటుంబాలకు సంబంధించిన ప్రత్యేక ప్రశ్న లేకపోవడంపై ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు. ఎస్సీ, ఎస్టీ కుటుంబాల వివరాలను సేకరించినట్లుగానే ఓబీసీ కుటుంబాల వివరాలను కూడా సేకరించాలని కోరారు. బీసీల జనాభా లెక్కలు సమగ్రంగా వెల్లడయ్యేలా జనగణన ప్రశ్నావళిలో ఓబీసీలకు ప్రత్యేక కాలమ్ చేర్చాలని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్ల సాధన కోసం నిర్వహిస్తున్న బీసీల జనబేరికి అన్ని బీసీ కుల సంఘాల నాయకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీసీ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వైరాగడే మారుతి పటేల్, మాలి సంఘం రాష్ట్ర నాయకుడు శంకర్ పటేల్, బీసీ విద్యార్థిజూ సంఘం జిల్లా అధ్యక్షుడు లోబడే లాహు కుమార్, బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు మామిడి కిరణ్ కుమార్, గంగపుత్ర సంఘం జిల్లా అధ్యక్షుడు పర్రె యాదగిరి, శెండే నాందేవ్, జి. రమేష్, బండి తిరుపతి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

సరండి పాఠశాలలో ఎంపీడీవో తనిఖీలు

ప్రధానోపాధ్యాయుడిపై ఆరోపణల నేపథ్యంలో విద్యార్థులతో ముఖాముఖి

సర్పంచ్ ఫిర్యాదుతో క్షేత్రస్థాయిలో విచారణ.. ఎంఈఓకు నివేదిక

ఆసిఫాబాద్ , నవంబర్ 21 ప్రజా జ్యోతి కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలంలోని సరండి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడి విధుల నిర్వహణపై వస్తున్న ఆరోపణల నేపథ్యంలో అధికారులు స్పందించారు. శనివారం మండల ఎంపీడీవో పాఠశాలను సందర్శించి క్షేత్రస్థాయిలో పరిస్థితులను పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో నేరుగా మాట్లాడి పాఠశాల నిర్వహణ, విద్యాబోధన, ప్రధానోపాధ్యాయుడి విధుల తీరుపై వివరాలు సేకరించారు.పాఠశాలలో మధ్యాహ్న సమయంలో ఉపాధ్యాయుడు అందుబాటులో ఉంటున్నారా? విద్యాబోధన సక్రమంగా సాగుతోందా? విధుల నిర్వహణలో ఏమైనా నిర్లక్ష్యం జరుగుతోందా? అనే అంశాలపై విద్యార్థులను ఒక్కొక్కరిగా అడిగి తెలుసుకున్నట్లు సమాచారం. విద్యార్థులు వెల్లడించిన వివరాలను నమోదు చేసుకున్న ఎంపీడీవో, ఈ వ్యవహారంపై ఉన్నతాధికారులతో ఫోన్‌లో మాట్లాడి పరిస్థితిని వివరించినట్లు తెలిసింది.

సర్పంచ్ ఫిర్యాదుతో అధికారుల కదలిక


పాఠశాల నిర్వహణపై గ్రామ సర్పంచ్ మొహర్లే బాపూజీ గతంలో సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేశారు. ప్రధానోపాధ్యాయుడు విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, కార్యాలయ పనుల పేరుతో పాఠశాల నుంచి బయటకు వెళ్తున్నారని, మద్యం సేవించి



తిరిగి వస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయని ఫిర్యాదులో పేర్కొన్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో పాఠశాల పరిస్థితులపై నివేదికను ఎంఈఓకు అందించినట్లు సర్పంచ్ వెల్లడించారు.

వాస్తవాలు తేల్చాలని గ్రామస్థుల డిమాండ్

పాఠశాల హాజరు రిజిస్టర్, సెలవుల వివరాలు, విధుల నిర్వహణ, విద్యాబోధన తీరును సమగ్రంగా పరిశీలించి ఆరోపణల్లో వాస్తవాలను నిగ్గు తేల్చాలని గ్రామస్థులు కోరుతున్నారు. ఆరోపణలు నిజమని తేలితే నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో వాస్తవాలను స్పష్టం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని పాఠశాలలో నాణ్యమైన విద్యాబోధన జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఎంపీడీవో తనిఖీ, ఎంఈఓకు నివేదిక అందిన నేపథ్యంలో విద్యాశాఖ తదుపరి చర్యలపై గ్రామంలో ఆసక్తి



నెలకొంది.ఈ తనిఖీ సందర్భంగా సర్పంచ్ మొహర్లే బాపూజీతో పాటు సంబంధిత అధికారులు, ఇతరులు పాల్గొన్నారు.

రెండు బొగ్గు బ్లాక్‌లు సింగరేణి చేతికి.....!!!

శ్రావణపల్లి, కోయగూడెం బ్లాక్-3పై సింగరేణి, తెలంగాణ జెన్‌కో మాత్రమే బిడ్లు

26వ విడత బొగ్గు గనుల వేలంలో ఆసక్తి చూపిన పలు ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలు

మంచిర్యాల, 21,నవంబర్ (ప్రజాజ్యోతి):కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న బొగ్గు గనుల వేలం ప్రక్రియలో తెలంగాణకు చెందిన రెండు కీలక బొగ్గు బ్లాక్‌లు సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్‌కు దక్కే అవకాశాలు స్పష్టమవుతున్నాయి. 26వ విడత బొగ్గు గనుల వేలంలో భాగంగా శ్రావణపల్లి ఓపెన్‌కాస్ట్ ప్రాజెక్టు (ఓసీపీ), కోయగూడెం బ్లాక్-3 బొగ్గు గనులకు సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్‌తో పాటు తెలంగాణ పవర్ జనరేషన్ కార్పొరేషన్ లిమిటెడ్ (టీజీ జెన్‌కో) మాత్రమే సాంకేతిక బిడ్లు దాఖలు చేశాయి. ఈ రెండు బ్లాక్‌లకు సంబంధించి ఇతర ప్రైవేటు సంస్థలు బిడ్లు వేయకపోవడం ప్రాధాన్యత సంతరించుకుంది.

రెండు బ్లాక్‌లకు రెండేసి బిడ్లు

నవంబర్ 20, 2026న విడుదల చేసిన బిడ్డర్ల జాబితా ప్రకారం శ్రావణపల్లి ఓసీపీకి టీజీ జెన్‌కో, సింగరేణి సంస్థలు బిడ్లు సమర్పించాయి. అదేవిధంగా కోయగూడెం బ్లాక్-3కు కూడా ఈ రెండు సంస్థలే సాంకేతిక బిడ్లు దాఖలు చేశాయి. దీంతో ఈ రెండు బొగ్గు బ్లాక్‌లపై సింగరేణి పోటీ ప్రధానంగా ప్రభుత్వ రంగ సంస్థ అయిన టీజీ జెన్‌కోతోనే ఉండనుంది. తదుపరి వేలం ప్రక్రియలో ఎవరు విజేతగా నిలుస్తారన్నది ఆసక్తికరంగా మారింది.

15 బొగ్గు గనులకు బిడ్లు..

బొగ్గు గనుల (ప్రత్యేక నిబంధనలు) చట్టం కింద 26వ విడత, గనులు మరియు ఖనిజాల (అభివృద్ధి, నియంత్రణ) చట్టం కింద 16వ విడత వేలం ప్రక్రియలో భాగంగా మొత్తం 15 బొగ్గు గనులకు



సంబంధించి బిడ్డర్ల వివరాలను నామినేటెడ్ అథారిటీ వెల్లడించింది. దయాకప్పిన్, మీనాక్షి సెంట్రల్, బంధ ఉత్తర, సువాగాన్ టెలిసాహి, పాతాళ్ తూర్పు, సమ్మిట్ తూర్పు, నేరద్ మాలెగావ్, శ్రావణపల్లి ఓసీపీ, కోయగూడెం బ్లాక్-3, పట్టురి పిపారియా సౌత్, గోల్, టాంగర్ష్వి సౌత్, బదితహాల్-కొందుదిహా, లేవండి, చతబార్ కంట్రీస్ తదితర బొగ్గు గనులకు వివిధ ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలు సాంకేతిక బిడ్లు దాఖలు చేశాయి.

పలు సంస్థల మధ్య పోటీ

మీనాక్షి సెంట్రల్ బొగ్గు గనికి 13 సంస్థలు బిడ్లు దాఖలు చేయగా, దయాకప్పిన్ గనికి 10 సంస్థలు పోటీపడ్డాయి. సమ్మిట్ తూర్పు గనికి అత్యధికంగా 17 సంస్థలు బిడ్లు సమర్పించాయి. నేరద్ మాలెగావ్ గనికి 10 సంస్థలు బిడ్లు దాఖలు చేశాయి. ఎన్టీపీసీ మైనింగ్, ఎన్ఎల్‌సీ ఇండియా, హిందాల్కో, జిందాల్ పవర్, రిలయన్స్ ఇండస్ట్రీస్, వేదాంత తదితర ప్రముఖ సంస్థలు వేలంలో పాల్గొన్నాయి.

పది బొగ్గు గనుల టెండర్లు రద్దు



మరోవైపు కబితీర్థ, పతాఖురి పిపారియా నార్త్ బొగ్గు గనులకు ఒక్కొక్క సాంకేతిక బిడ్ మాత్రమే అందింది. న్యూ పత్రసారా నార్త్, కోసర్ డోంగర్ గావ్, ఝూర్ పాలం తంగర్ ఘాట్, కరిచాపర్ వెస్ట్, నవాగావ్ ఈస్ట్, నవాగావ్ వెస్ట్, రాజ్ ధర్, తత్వా, ముందర్ పర్వత్ తదితర తొమ్మిది బొగ్గు గనులకు ఎలాంటి బిడ్లు అందలేదు. దీంతో సెప్టెంబర్ 17, 2026నాటి టెండర్ పత్రంలోని నిబంధనల ప్రకారం ఆయా గనులకు సంబంధించిన టెండర్ ప్రక్రియను రద్దు చేసినట్లు నామినేటెడ్ అథారిటీ ప్రకటించింది.

సింగరేణికి కీలక పరిణామం

శ్రావణపల్లి ఓసీపీ, కోయగూడెం బ్లాక్-3లకు సింగరేణి, టీజీ జెన్‌కో మాత్రమే బిడ్లు దాఖలు చేయడం తెలంగాణ బొగ్గు పరిశ్రమకు కీలక పరిణామంగా మారింది. ఈ రెండు బ్లాక్‌లను సింగరేణి దక్కించుకుంటే సంస్థ భవిష్యత్ బొగ్గు ఉత్పత్తి సామర్థ్యానికి, రాష్ట్ర ఇంధన అవసరాలకు మరింత ప్రయోజనం చేకూరే అవకాశం ఉంది. అయితే తుది విజేతను నిర్ణయించేది తదుపరి వేలం ప్రక్రియేనని గమనించాలి.

బీసీల జనభేరికి భారీగా తరలిరావాలి

హామీలు అమలు చేయకుంటే కామారెడ్డిలో లక్ష మందితో బీసీ గర్జన

వాల్ పోస్టర్లను ఆవిష్కరించిన విద్యార్థి సంఘాల నాయకులు

ఆసిఫాబాద్ నవంబర్ 21 ప్రజా జ్యోతి బీసీల హక్కుల సాధన కోసం డిసెంబర్ 14, 15 తేదీల్లో న్యూఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో నిర్వహించనున్న బీసీల జనభేరి సభకు విద్యార్థులు, బీసీలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు లోబడే లాహుకుమార్ పిలుపునిచ్చారు. శనివారం జిల్లా కేంద్రంలోని మాతృశ్రీ జూనియర్ కళాశాలలో బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు లోబడే లాహుకుమార్, బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు మామిడి కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో విద్యార్థినీ, విద్యార్థులు సభకు సంబంధించిన వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో లాహుకుమార్ మాట్లాడుతూ.. ఎన్నికల ముందు కామారెడ్డి డిక్లరేషన్ పేరుతో బీసీలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించిందని ఆరోపించారు. ఏటా రూ.20 వేల కోట్ల బడ్జెట్ కేటాయింపు, బీసీ సబ్‌ప్లాన్‌కు చట్టబద్ధత, కాంట్రాక్టుల్లో 42 శాతం రిజర్వేషన్లు వంటి హామీలను అమలు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తోందని విమర్శించారు. నామినేటెడ్ పదవులతోపాటు ఐఏఎస్, ఐపీఎస్, వీసీ పోస్టుల్లో కులగణన ఆధారంగా బీసీలకు 60 శాతం వాటా



కల్పించాలని డిమాండ్ చేశారు.నెల రోజుల్లోగా కామారెడ్డి డిక్లరేషన్ హామీలను అమలు చేయకపోతే లక్ష మందితో కామారెడ్డిలో బీసీ గర్జన నిర్వహించి ప్రభుత్వంపై ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. జాతీయ జనగణనలో బీసీ కులగణన చేపట్టేలా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడమే లక్ష్యంగా ఢిల్లీలో నిర్వహించే జనభేరి సభను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో అశ్విని, మౌనిక, మనీషా, శిరీష, సంధ్య, రాకేష్, మహేష్, శ్రీకాంత్, సుభాష్, విలాస్, శంకర్, నాందేవ్ తదితరులు పాల్గొన్నారు.

జీఓ 49 ను వెంటనే రద్దు చేయాలి, పోడు భూములకు హక్కు పత్రాలు ఇవ్వాలి

గిరిజన గ్రామాలకు రోడ్డు సౌకర్యాలు విద్య వైద్యం మౌలిక వసతులు కల్పించడం లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం

తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం టీఏజిఎస్ రాష్ట్ర 4వ నాలుగో మహాసభలను జయప్రదం చేయాలి:

తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం తిర్యాని మండల అధ్యక్షులు టేకం భీమ్ రావు, కార్యదర్శి .అత్రం అనంత్ రావ్:

నవంబర్ 21,కేరామేరీ ప్రజాజ్యోతి ప్రతినిధి: తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర 4వ మహాసభలను జయప్రదం చేయాలని అన్నారు. తిర్యాని మండల అధ్యక్షులు టేకం భీమ్రావు, కార్యదర్శి మాత్రం అసంతరావు అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదివాసుల అభివృద్ధికి సవతి ప్రేమ చూపిస్తున్నాయని అన్నారు. ఆదివాసి గ్రామాలలో సరైన రోడ్ సౌకర్యాలు లేక గిరిజనులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని అన్నారు.అలాగే పోడు భూముల హక్కు పత్రాలు ఇవ్వాలని అదే విధంగా జిఓ.49 ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. అడవి నుండి ఆదివాసులను గ్రామాలను ఖాళీ చేసే ప్రయత్నాలు మానుకోవాలని అన్నారు. 49 జీఓ శాశ్వతంగా రద్దు చేయాలని సూచించారు ఆదివాసి గ్రామాలను రోడ్డు,విద్య,వైద్యం లాంటి మౌలిక వసతులు కల్పించి వెంటనే అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు.చెలిమేల బుగ్గరాంగూడ,ఛాతి గూడ,మాణిక్యపూర్, అర్జున్ లోద్ది, భీంపూర్, రాజుగూడ, ధనపూర్, మోహింద పంగిడి, బుగగూడ, జెండగూడ, గ్రామాలలో ఈనెల సభకి ఆదివాసియువత మహిళలు తప్పనిసరిగా హాజరై సభను జయ ప్రదం చేయాలని అన్నారు.అనంతరం మండలంలోని విధివిధిన ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తిర్యాణి మండలంలోని టిఏజిఎస్ మండలం అధ్యక్షుడు అత్రం భీంరావ్, ప్రధాన కార్యదర్శి అత్రం అనంతరావు, కోశాధికారి అత్రం పోచిరామ్,మండల నాయకులు టెకం రమే?







నషా ముక్తికి కృషి

-మత్తు మహమ్మారిని మటుమాయం చేద్దాం

-మత్తు నిర్మూలనకు యువత పాటుపడాలి

-వి నెట్ బోథ్ నియోజకవర్గ కన్వీనర్ గా షేక్ అలీ





బోథ్ నవంబర్ 21 (ప్రజా జ్యోతి) హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ మార్గదర్శకత్వంలో ముందుకు వెళ్తున్న విద్యార్థి నేస్తం ఎడ్యుకేషనల్ ట్రస్ట్ (వి నెట్) బోథ్ నియోజకవర్గ ఇన్చార్జిగా ధన్నూర్ (బి)కి చెందిన విద్యావేత్త షేక్ అలీ నియమితులయ్యారు.ట్రస్ట్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ డా.పి. మురళీమనోహర్ అధికారిక నియామక ఆహ్వాన పత్రాన్ని అందజేశారు. సాంస్కృతిక వేదిక 'అలైబలై'తో కలిసి, కేంద్ర ప్రభుత్వ ప్రతిష్ఠాత్మక కార్యక్రమమైన 'నషా ముక్త భారత్' ((డ్రగ్స్ రహిత భారత్) సాధనలో భాగస్వాములై, యువతను మత్తు పదార్థాల బారి నుండి కాపాడేందుకు కృషి చేయబోతున్నట్లు వెల్లడించారు. "వికసిత్ భారత్ కోసం యువత సాధికారత" అనే లక్ష్యంతో పని చేస్తున్న వి నెట్ ఉద్యమాన్ని ముందుకు తీసుకు వెళ్తుందన్నారు.

ప్రతి అంశం సైన్స్ తో ముడి పడి ఉంది

ఆదిలాబాద్ ఆర్డిఓ జగదీ శ్వర్



ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 21,(ప్రజా జ్యోతి) ప్రతి అంశం సైన్స్ తో ముడి పడి ఉందనిజగదీశ్వర్ రావు రెవెన్యూ డివిజన్ అధికారి ఆదిలాబాద్ అన్నారు. శని వారం ఆదిలాబాద్ పట్టణం లోని లిటిల్ ఫ్లవర్ స్కూల్ లో మండల స్థాయి చెకుము కి సైన్స్ టాలెంట్ టెస్ట్ కార్య క్రమంకు రెవెన్యూ డివిజన ల్ అధికారి పుల్లూరి జగదీ శ్వర్ ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులను ఉద్దేశిం చి మాట్లాడుతూ మన జీవి తంలో ప్రతి అంశం సైన్స్ తో ముడి పడి ఉందన్నారు. ఈ రోజులలో సైన్స్ దినదినాభి వృద్ధి చెందుతూ ఉంటే మ రోవైపు ఆశాస్త్రీయత కూడా అదే స్థాయిలో పెరుగుతోం దని, ఏ విషయాన్నీ ఎవరు చెప్పిన గుడ్డిగా నమ్మకుండా దాన్ని పరిశీలించి రుజువు చేయబడిన తర్వాతనే న మ్మాలి అని, శాస్త్ర సాంకేతి క రంగంలో ఘనమైన అభివృద్ధి చెందిన ఈ తరుణంలో కూడా మూఢనమ్మకాలు నమ్మడం సరైంది కాదన్నారు. రాజ్యాంగం లోని ఆర్టిక ల్ 51 ఘష్ట లో అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించడం కేవలం ప్రభుత్వం బాధ్యతగా భావించడం సరికాదు. ఇందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు.విద్యార్థులుగా మీరందరూ శాస్త్రీయ అవగాహనతో ప్రతి అంశాన్ని పరిశీలించి పరిశోధించి బాల శాస్త్ర వేత్తలుగా ఎదిగి మన దేశానికి సైన్స్ లో నోబెల్ లాంటి ప్రతిష్ట త్మక బహుమతులు సాధించి భారత దేశ గొప్పతనన్ని నలుమూలలా చాటాలి అని చెప్పారు.అనేక సైన్స్ సంబంధం విషయాలు– కాంతి వేగం, గురుత్వాకర్షణ శక్తి, న్యూటన్ గమన సూత్రాల కి సంబంధించి విద్యార్థులని కొన్ని ప్రశ్నలు అడిగి,వారిలో పరిశోధనల పట్ల ఆసక్తి కలిగేలా స్ఫూర్తి పొందేలా మాట్లాడడం జరిగింది. మండల స్థాయి ప్రశ్నపత్రాలను ఆర్డిఓ గారి చేతుల మీదుగా విడుదల చేసి విద్యార్థులకు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో లిటిల్ ఫ్లవర్ స్కూల్ ప్రిన్సిపల్ దేవేందర్ పటాస్కర్, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి నూతుల రవీందర్, గౌరవ అధ్యక్షులు ఏ. దయాకర్, జిల్లా కోశాధికారి ఏ. సంతోష్, వైభవ్ ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

మూడు దశాబ్దాల నిరీక్షణకు తెర.. రాంపూర్‌లో సీసీ రోడ్డు నిర్మాణం పూర్తి

30 ఏళ్ల కల సాకారం కావడంతో కాలనీవాసుల హర్షం..

మంత్రి వివేక్ వెంకటస్వామికి కృతజ్ఞతలు

చెన్నూరు నియోజకవర్గం, నవంబర్ 21 (ప్రజాజ్యోతి):కోటపల్లి మండలం రాంపూర్ గ్రామంలోని కాలనీవాసులు గత 30 ఏళ్లుగా ఎదురుచూస్తున్న సీసీ రోడ్డు కల ఎట్టకేలకు సాకారమైంది. దశాబ్దాలుగా రహదారి సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్న ప్రజల సమస్యకు పరిష్కారం లభించింది. రాష్ట్ర కార్మిక, గనుల శాఖ మంత్రి డా. జి. వివేక్ వెంకటస్వామి ప్రత్యేక చొరవతో సీసీ రోడ్డు మంజూరు కావడంతో పాటు నిర్మాణ పనులు పూర్తయ్యాయి.గతంలో వర్షా కాలం వచ్చిందంటే చాలు.. కాలనీ రహదారులన్నీ బురదమయంగా మారి ప్రజలు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనేవారు. వృద్ధులు, చిన్నారులు, మహిళలు నిత్యం అవస్థలు పడేవారు. తాజాగా సీసీ రోడ్డు నిర్మాణం పూర్తికావడంతో ఈ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించినట్లయింది. కాలనీలో రహదారి సౌకర్యం మెరుగుపడటంతో స్థానికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

మంత్రి చొరవపై ప్రశంసలు

మూడు దశాబ్దాలుగా పరిష్కారానికి నోచుకోని సమస్యను గుర్తించి, సీసీ రోడ్డు మంజూరుకు కృషి చేసిన మంత్రి వివేక్ వెంకటస్వామికి కాలనీవాసులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికల హామీలకే పరిమితం కాకుండా ప్రజల అవసరాలను గుర్తించి అభివృద్ధి పనులు చేపట్టడం అభినందనీయమని పేర్కొన్నారు.“మా 30 ఏళ్ల కలను



నిజం చేసిన మంత్రి వివేక్ వెంకటస్వామికి జీవితాంతం రుణపడి ఉంటాం. మా కాలనీ అభివృద్ధికి సహకరించిన ఆయనకు ఎల్లప్పుడూ కృతజ్ఞులమై ఉంటాం” అని కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు.రాంపూర్ గ్రామ అభివృద్ధికి, ప్రజల సమస్యల పరిష్కారానికి సహకరిస్తున్న మంత్రి వివేక్ వెంకటస్వామికి గ్రామ ప్రజలు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.అభివృద్ధి పనులు ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడంలో కీలకమని ఈ సందర్భంగా స్థానికులు పేర్కొన్నారు.

పాఠశాలలను సందర్శించిన జిల్లా పాఠశాల తనిఖీ బృందం సభ్యుడు జాదవ్ రవీందర్



ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 21,(ప్రజా జ్యోతి) ఆదిలాబాద్ జిల్లా పాఠశాల తనిఖీ బృందం సభ్యులు న వంబర్ 21న ఉట్నూర్ మండలంలోని యుపిఎస్ బీర్సాయిపేట్ పాఠశాలను సంద ర్శించారు.ఈ సందర్భంగావిద్యార్థుల విద్యా ప్రగతిని, చదివే సామర్థ్యాన్ని పరిశీలించారు.తరగతి గదులను సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు.మధ్యాహ్న భోజన నాణ్యతను, వంట గది పరిశుభ్రతను తనిఖీ చేశారు.విద్యార్థుల హాజరు, అభ్యసన స్థాయి, మౌలిక వసతులను పరిశీలించారు.పాఠశాల అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రధానోపా ధ్యాయుడిని అడిగి తెలు సుకున్నారు.ఉపాధ్యాయుల కృషిని అభినందిస్తూ, విద్యార్థుల విద్యా ప్రగతి కోసం మరింత కృషి చేయాలని ఈ నెల 23 . నుంచి 25 తేదీన ఆన్లైన్లో జరిగే మిడిల్ లైన్ ప రీక్షకు కనీసం 80 శాతం మంది విద్యార్థులు నిర్దేశితమైన సామర్థ్యాలు సాధించే విధంగా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపా ధ్యాయుడు తిరుపతి, ఉపాధ్యాయులు ఉత్తమ్ జాదవ్, భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

సర్సిల్క్ భూ బాధిత కుటుంబాలకు అండ గా ఉంటా ఎవ్వరు మనోధైర్యం కోల్పో వద్దు,భావోద్వేగానికి, గురి కావొద్దు.శాశ్వత పరిష్కారం కోసం కృషి చేద్దాం

తెలంగాణ రక్షణ సేన పార్టీ సిర్పూర్(టి) నియోజకవర్గ ఇన్చార్జి కావేటి సబితా, మనోహర్

ఈ సమస్యను రాజకీయం చేయకుండా సమరాస్యంగా పరిష్కరించాలి,కావేటి సబిత:



నవంబర్ 21,కేరామేరి ప్రజాజ్యోతి ప్రతినిధి; కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి)నియోజక వర్గంలోని సిర్పూర్ కాగజ్నగర్ సర్ సిల్క్ కంపెనీ లో పనిచేసిన కార్మికులు ఎన్నో సంవత్సరాలుగా నివాసం ఉంటున్న కుటుంబాలకు కంపెనీ యాజమాన్యం నుంచి ఖాళీ చేయాలని నోటీసులు అందడంతో ఆందోళన చెందుతున్న నేపథ్యంలో తెలంగాణ రక్షణ సేన పార్టీ సిర్పూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ కావేటి సబితా మనోహర్ చింతగూడ కోయవాగు బాధిత కుటుంబాలను నేరుగా కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కంపెనీ నుంచి నోటీసులు అందుకున్న కుటుంబాలతో మాట్లాడి వారి ఇబ్బందులు, ప్రస్తుతం ఎదుర్కొంటున్న పరిస్థితులను తెలుసుకున్నారు. బాధిత కుటుంబాల ఆందోళనలను శ్రద్ధగా విని, వారికి ధైర్యం కల్పిస్తూ సమస్య పరిష్కారానికి తన వంతు పూర్తి మద్దతు అందిస్తానని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా కావేటి సబితా మనోహర్ మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా సర్ సిల్క్ పనిచేసిన కార్మికులు కోసిని, చింతగూడ, కోయవాగు లో నివాసం ఉంటూ తమ జీవితాలను ఇక్కడే కొనసాగిస్తున్న కుటుంబాలను ఒక్కసారిగా ఖాళీ చేయాలని కోరడం ఆందోళన కలిగించే విషయమని అన్నారు. నోటీసులు అందుకున్న కుటుంబాలు ఎవరూ మనోధైర్యం కోల్పోవద్దని, ఎవరూ భావోద్వేగానికి గురికావాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. సమస్యను ఉద్రిక్తతలకు దారితీయకుండా, అందరి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకొని శాశ్వత పరిష్కారం కోసం కలిసి కృషి చేస్తామని అన్నారు. బాధితుల సమస్యలను అర్థం చేసుకోవడా?

మున్సిపాలిటీ మహిళ కార్మికరాలి దాడి పట్ల ఖానాపూర్ లో సిఐటియు నిరసన



ఖానాపూర్ నవంబర్ 21 (ప్రజా జ్యోతి) నిర్మల్ జిల్లా ఖానాపూర్ మున్సిపాలిటీ కార్మికులు సీఐటీయూ ఆధ్వర్యంలో ఈరోజు మున్సిపాలిటీ కార్యాలయంలో ముందు నిరాసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది గత రెండు రోజుల క్రితం నల్గొండ పట్టణ మున్సిపాలిటీ పారిశుద్ధ్య విధులు నిర్వహిస్తున్న మహిళ పారిశుద్ధ్య కార్మికురాలు జనమ్మ పైనా నల్గొండ పట్టణానికి చెందిన బాలకృష్ణ విచాత రహితంగా కర్రతో మహిళ కార్మికురాల పైన అందరూ చూస్తుండగా దాడి చేయడం జరిగింది ఆ సంఘటన దాడిని తీవ్రంగా ఖండిస్తూ ఖానాపూర్ మున్సిపాలిటీ కార్యాలయం నుండి ర్యాలీగా బయలుదేరి కార్మికుల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించి పట్టణ పోలీస్ స్టేషన్లో దాడి చేసిన వ్యక్తిపై ఫిర్యాదు చేసి కఠినంగా శిక్షించాలని మున్సిపాలిటీ సిబ్బంది పైనా దాడులు జరగకుండా భద్రత కల్పించాలని ఫిర్యాదు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ కార్మికులు సీఐటీయూ అధ్యక్షులు బొమ్మేనా సురేష్ సుంచుల నారాయణ మున్సిపాలిటీ సిబ్బంది జావీద్ గంగాధర్ ముస్కారి రాకేష్ నాగరాజుశేఖర్ శంకరమ్మ రవిలావణ్య సాయి భూమన్న విజయ్ బాధేన్న నాగరాజు అమీర్, తదితరులు పాల్గొన్నారు

శిక్షణ ఐపఎస్‌లకు అపూర్వ స్వాగతం



సోనాల, నవంబర్ 21 (ప్రజాజ్యోతి):క్షేత్రస్థాయి పరిపాలనపై అవగాహన పెంచుకోవడానికి జిల్లాకు విచ్చేసిన శిక్షణ ఐఏఎస్ ట్రైనీ అధికారులకు సోనాల గ్రామపంచాయతీ సర్పంచ్ బిందుజ సుధీర్ రెడ్డి అపూర్వ స్వాగతం పలికారు.అనంతరం శిక్షణ ఐఏ ఎస్ అధికారి దీప్తి మోనాలి మాట్లాడుతూ.. జిల్లా యంత్రాంగం అందించిన ఆత్మీయ స్వాగతానికి కృతజ్ఞతలు తెలిపారు. ఇక్కడి పాలనా అనుభవాలను భవిష్యత్తులో సమర్థ వంతమైన సేవలు అందించడానికి ఉపయోగించుకుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ అధికారులు యోగేష్ బోర్కర్, శ్యామల

ఖానాపూర్‌లో భక్తిశ్రద్ధలతో గంగా హారతి కార్యక్రమం



ఖానాపూర్ నవంబర్ 21 (ప్రజాజ్యోతి)ఖానాపూర్ పట్టణంలోని పవిత్ర ఉత్తర వాహిని గౌతమి నది గోదావరి (గంగానది) తీరంలో శుక్రవారం రాత్రి 'గంగా హారతి' కార్యక్రమం అత్యంత భక్తిశ్రద్ధలతో, ఆధ్యాత్మిక వాతావరణంలో వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి స్థానిక భక్తులు, మహిళలు, పెద్దలు భారీ సంఖ్యలో తరలివచ్చి దీపాలు వెలిగించి, నదీమతల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా యజ్ఞాచార్యులు శ్రీమాన్ చక్రపాణి నరసింహమూర్తి, ప్రముఖ పండితులు నిమ్మగడ్డ సందీప్ శర్మ పాల్గొని భక్తులకు ఆధ్యాత్మిక ప్రవచనం అందించారు. వారు మాట్లాడుతూ, "మానవ జీవితంతో గోదావరి నదికి విడదీయరాని అనుబంధం ఉంది. మన సంస్కృతి, నాగరికత, జీవన విధానం నదుల చుట్టూనే అల్లుకున్నాయి. పుణ్యనదులను పూజించడం, వాటిని కాలుష్యం బారి నుండి కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత" అని గోదావరి నది ప్రాధాన్యతను వివరించారు.అలాగే, జనన మరణాల మధ్య సాగే ఈ మానవ జీవన ప్రయాణంలో ప్రతి ఒక్కరూ దైవచింతన, భక్తి భావం కలిగి ఉండాలని సూచించారు. అజ్ఞానమనే చిమ్మచీకటిని పారద్రోలడానికి మనం వెలిగించే ఒక చిన్న జ్ఞానదీపం ఎంతటి వెలుగునైతే ఇస్తుందో, దైవభక్తి కూడా జీవితంలో అంతటి మార్గదర్శనం చేస్తుందని ఆధ్యాత్మిక సందేశాన్ని ఇచ్చారు.వేదమంత్రోచ్చారణలు, మంగళ వాయిద్యాల నడుమ గోదావరి మాతకు ఇచ్చిన మహా హారతి భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. మహిళలు నది ఒడ్డున దీపాలను వదులుతూ భక్తిపారవశ్యంలో మునిగిపోయారు. ఈ కార్యక్రమంలో ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్ అంకం మౌనిక మహేందర్, హిందూ ఉత్సవ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు బుక వెంకటేశ్వర్లు, కౌన్సిలర్ పొలంపెల్లి రమేష్, దేవస్థానం అధ్యక్షులు అడ్డగట్ల రాజన్న, మంత్రి రాజ్యం సురేష్ జోగు రాజేశ్వరి తోట హనుమంతు రాచమల్ల రాజశేఖర్ స్థానిక ఆధ్యాత్మిక వేత్తలు, ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఏకలవ్య ఫౌండేషన్ సేవానిరతి అభినందనీయం.. కథల పోటీ విజేతలకు బహుమతి ప్రదానం.



ప్రధానోపాధ్యాయులు జాడి శ్రీనివాస్



ఖానాపూర్ నవంబర్ 21 (ప్రజా జ్యోతి)ఏకలవ్య ఫౌండేషన్ ద్వారా విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మక ను వెలికి తీయడంలో ఏకలవ్య ఫౌండేషన్ సంస్థ కృషి అభినందనీయమని నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలంలోని మస్కాపూర్ ప్రధానోపాధ్యాయులు జాడి శ్రీనివాస్ అన్నారు. ఖానాపూర్ మండలం మస్కాపూర్‌లోని పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో శనివారం నూజివీడు సీడ్స్ – ఏకలవ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన విద్యా వాహిని కథల పోటీ పోటీలతో గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రదానం చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేవలం వ్యాపార దృక్పథంతో కాకుండా సమాజానికి తిరిగి ఇవ్వాలనే గొప్ప సేవా నిరతితో ఏకలవ్య ఫౌండేషన్ గ్రామీణ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల ప్రతిభ ను ప్రోత్సహించడం ఎంతో స్ఫూర్తిదాయకమైన కృషి చేస్తున్నారని కొనియాడారు. వీరి పోటీలు విద్యార్థుల ఆలోచనలకు పదును పెట్టేదిగా ఉన్నాయన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులలో అపారమైన మేధస్సు ఉందని, ఏకలవ్యుడిలా పట్టుదల, ఏకాగ్రతతో కష్టపడి చదివి ఇలాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన విద్యార్థులకు పిలుపునిచ్చారు. పోటీలలో పాల్గొనడమే విజయానికి తొలి మెట్టు అని, బహుమతులు రాని వాళ్లు నిరాశ చెందకుండా మరింత కృషి చేయాలని సూచించారు. అనంతరం సీనియర్స్ విభాగంలో ప్రథమ బహుమతి ఎన్.నిశిత, ద్వితీయ బహుమతి గాజుల సాత్విక్, తృతీయ బహుమతి భరత్ వర్షిత్, జూనియర్స్ విభాగం లో ప్రథమ బహుమతి మహమ్మద్ ముక్తదీర్, ద్వితీయ బహుమతి ఏం.శాన్వి , తృతీయ బహుమతి కె.అచ్యుత్ గెలుపొందగ వారికి బహుమతులు అందించారు. కాగా ఇటీవల నిర్వహించిన చెకుముఖి టాలెంట్ టెస్ట్ ఆంగ్ల మాధ్యమం లో జిల్లా మొదటి స్థానం నల్ల అభినయ్, రెండవ స్థానం నముండ్ల వరుణ్, తృతీయ స్థానం పి. మహేశ్వర్, తెలుగు మాధ్యమంలో మొదటి స్థానం ఆంకార్ దత్తు, రెండవ స్థానం పి. ఓంకార్, మూడవ స్థానం డి. శ్రీనిధి సాధించగా వాళ్లకు సర్టిఫికెట్ల ప్రదానం చేసారు.అలాగే ఎల్టా ఆంగ్ల టాలెంట్ పోటీలలో వక్తృత్వ విభాగంలో సీనియర్స్ మొదటి స్థానం ఆంకార్ ఖుషి, జూనియర్స్ విభాగంలో మొదటి స్థానం పి. మహేశ్వర్ సాధించారు. పరీక్ష విభాగంలో జూనియర్స్ సెక్షన్ లో శ్రీహిత్ విజేతగా నిల్వగా వీళ్ళకి ఉపాధ్యాయులు ప్రశంస సర్టిఫికెట్ లు అందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బోనగిరి నరేందర్ రావు, వెన్నం అంజయ్య, షేక్ ఇమ్రాన్, కట్ల శ్రీనివాస్, గడప దీప్తి, మేకల చందన,పుప్పాల స్వప్న, గంగాధర్, ప్రకాష్, నితీష్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

" పార్డి (కే) గ్రామంలో పల్లె నిద్ర కార్యక్రమం



సోనాల, నవంబర్ 21 (ప్రజాజ్యోతి):ప్రజల మధ్యకు వెళ్లి వారి సమస్యలను స్వయంగా తెలుసుకొని, వాటి పరిష్కారానికి కృషి చేయాలనే లక్ష్యంతో బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ చేపట్టిన "పల్లె నిద్ర" కార్యక్రమానికి సోనాల మండలం పార్డి (కే) గ్రామంలో డోలు చప్పులతో, పూలమాలలు, శాలువాలతో ఘనంగా ఘన స్వాగతం లభించింది.ఈ సందర్భంగా ఆడే గజేందర్ మాట్లాడుతూ.. "మీ సమస్యలు తెలుసుకోవడానికి, మీ కష్టసుఖాల్లో పాలుపంచుకోవడానికి మీ గ్రామానికి వచ్చాను. ప్రజలకు అందు బాటులో ఉంటూ, గ్రామాల్లోని సమస్యలను స్వయంగా తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేయడమే పల్లె నిద్ర కార్యక్రమం ముఖ్య ఉద్దేశం" అని తెలిపారు.అనంతరం గ్రామస్తులతో ఆత్మీయంగా మమేకమైన ఆయన గ్రామంలోని సమస్యలు, అభివృద్ధి పనులు, స్థానిక పరిస్థితులపై చర్చించారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్, సోనాల మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు చౌహాన్ వినోద్ సింగ్, ఉప సర్పంచ్, గ్రామ పటేల్, దేవరి, మహాజన్ తదితరులు గ్రామంలోని పలు సమస్యలను ఆడే గజేందర్ గారికి దృష్టికి తీసుకెళ్లారు.గ్రామస్తులు తెలిపిన ప్రతి సమస్యను ఆయన విని, వాటి పరిష్కారానికి తప్పకుండా తన వంతు కృషి చేస్తానని తెలిపారు. జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు, అధికారుల దృష్టికి సమస్యలను తీసుకెళ్లి పరిష్కారమయ్యేలా కృషి చేస్తానని భరోసా కల్పించారు ఈ కార్యక్రమంలో నాయకులు విచార్ విభాగ్ రాష్ట్ర కన్వీనర్ తుల అరుణ్, ఆత్మ చైర్మన్ గొర్ల రాజు యాదవ్, సోనాల మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు చౌహాన్ వినోద్ సింగ్, చింతల్ బోరి సర్పంచ్ శ్రీరామ్ గైక్వాడ్, కోట (కే) సర్పంచ్ పూజ సంగ్రామ్, వజ్జర్ సర్పంచ్ ఆత్రం లక్ష్మణ్, ఘన్పూర్ సర్పంచ్ మడావి రమాదేవి, బుతాయి సర్పంచ్ రజాక్, పీఏసీఎస్ డైరెక్టర్ లోలపు పోశెట్టి, మాజీ మండల అధ్యక్షుడు గుడాల శేఖర్, బోథ్ మండల అధ్యక్షుడు మెరుగు భోజన్న, బజార్ హత్నూర్ మండల అధ్యక్షుడు కళ్మెం విట్టల్, ఆత్మ డైరెక్టర్ శ్రీధర్ ముండే, ఉప సర్పంచుల సంఘం ఉపాధ్యక్షుడు సుద్దుల అరుణ్ కుమార్, జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి భీంరావు పాటిల్, బోథ్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు గుడాల అనీష్ కుమార్, సోనాల మండల అధికార ప్రతినిధి రాంచందర్, సీనియర్ నాయకులు ప్రకాష్, లాలూరామ్, చిలుకూరి నరేందర్, బశెట్టి సుదర్శన్, నల్ల విజయ భాస్కర్ రెడ్డి, తుల అజయ్, చెట్లపెల్లి సుధీర్, సంతోష్ రెడ్డి, మాజీ సర్పంచ్ రామదాస్, సురేష్, రాథోడ్ బలిరాం, కాకాజీ, సంతోష్, బోథ్ మండల అధికార ప్రతినిధి అచ్యుతానంద రెడ్డి, జిల్లా మైనారిటీ ప్రధాన కార్యదర్శి అబ్రర్, బోథ్ మండల మైనారిటీ అధ్యక్షుడు అలీమొద్దీన్, సన్నీ రెడ్డి, రాథోడ్ రమేష్, జలపాత్, సల్మాన్, జాదవ్ గణేష్, అమీర్,బుక రాములు,గంగాధర్ మాజీ బోథ్ అసెంబ్లీ అధికార ప్రతినిధి యండి సద్దాం,మౌలానా తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

చేయూత పెన్షన్లు, ఇందిర మ్మ కుటుంబ బీమాతో నిరు పేదలకు ఆర్థిక భరోసా

బజార్‌హత్నూర్‌లో ఘనం గా నూతన పెన్షన్ మంజూరు పత్రాలు, కుటుంబబీమా పత్రాల పంపిణీ కార్యక్రమం

ప్రభుత్వ సలహాదారు పి. సుదర్శన్ రెడ్డి జిల్లా కలెక్టర్ రాజర్షి షా







ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 21,(ప్రజా జ్యోతి) ఆర్థికంగా వెనుకబడిన పేద కుటుంబాలకు అండగా నిలి చి, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందించడమే రా ష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్య మని ప్రభుత్వ సలహాదారు పి. సుదర్శన్ రెడ్డి అన్నారు. పేదలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు ప్రభుత్వం చే యూత ఆసరా పెన్షన్లు, ఇం దిరమ్మ కుటుంబ జీవిత బీ మా వంటి పథకాలను అమలు చేస్తోందని తెలిపారు.బోథ్ నియోజకవర్గంలోని బజార్‌హత్నూర్ మండల కేంద్రంలో శనివారం నిర్వ హించిన నూతన చేయూత పెన్షన్ మంజూరు పత్రాల పంపిణీ, ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం కా ర్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. స్థానిక ఎమ్మెల్యే అనిల్ జా దవ్, జిల్లా కలెక్టర్ రాజర్షి షాతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారం భించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారు పి. సుదర్శన్ రెడ్డి మాట్లాడు తూ పేద ప్రజల సంక్షేమం, సామాజిక భద్రతకు ప్రభు త్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి ఎలాంటి పై రవీలకు అవకాశం లేకుండా పారదర్శకం గా సంక్షేమ పథ కాలను అందిస్తున్నామని పే ర్కొన్నారు. కుటుంబాని కి పెద్దదిక్కుగా ఉన్న వ్యక్తి అను కోని పరిస్థితుల్లో మరణిస్తే ఆ కుటుంబం ఆర్థికంగా ఇ బ్బందులు పడకుండా ఉండాలనే ఉద్దేశంతో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని ప్రవేశపెట్టినట్లు వివ రించారు. ఈ పథకం నిరుపే ద కుటుంబాలకు కష్టకాలంలో అండ గా నిలుస్తుందని అన్నారు.స్థానిక ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడు తూ వెనుకబడిన బోథ్ ని యోజకవర్గ అభివృద్ధితో పాటు గిరిజన, మారుమూ ల ప్రాంతాల ప్రజల సంక్షేమా నికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. నియో జకవర్గంలో కొత్తగా అర్హులైన వారికి చేయూత పెన్షన్లు మంజూరు కావడం సంతోష కరమని పేర్కొన్నారు. పెన్షన్ల ద్వారా వృద్ధులు, దివ్యాంగులు, ఇతర అర్హులైన నిరుపే దలకు ఆర్థిక సహాయం అందుతుందని తెలిపారు. ఇం దిరమ్మ కుటుంబ జీవిత బీ మా పథకంలో అర్హులైన ప్రతి కుటుంబం తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని సూ చించారు. గ్రామస్థాయిలో నిర్వహిస్తున్న ప్రత్యేక నమోదు శిబిరాలను ప్రజలు సద్వి నియోగం చేసుకోవాలని కోరారు. ప్రభుత్వ సంక్షేమ పథ కాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ, ప్రభుత్వ మార్గదర్శ కాల ప్రకారం ఆదిలాబాద్ జిల్లాలో మొత్తం 14,579 నూతన పెన్షన్ల మంజూరు పత్రాల పంపిణీ చేపట్టినట్లు తెలిపారు. ఇందులో బోథ్ ని యోజకవర్గ పరిధిలో సుమా రు 6 వేల పెన్షన్లు, బజార్ హత్నూర్ మండలంలో 600కు పైగా పెన్షన్లు ఉన్నాయ ని వివరించారు. క్షేత్రస్థాయిలో సమగ్ర పరిశీలన పూర్తి చేసి అర్హులైన వారికి పెన్షన్లు అందజేస్తున్నామని పేర్కొన్నారు. సదరం ధ్రువీకరణ పత్రాలకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల పరిష్కారానికి ఈ నెలలో ప్ర త్యేక వైద్య శిబిరాలు నిర్వ హించనున్నట్లు తెలిపారు. అవసరమైన ధ్రువీకరణ ప్ర క్రియ పూర్తయిన వారికి వ చ్చే నెల నుంచి పెన్షన్లు అందేలా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. ఇంది రమ్మ కుటుంబ జీవిత బీ మా పథకం నమోదు ప్రక్రి య ప్రారంభమైన ఒక్క రో జులోనే జిల్లావ్యాప్తంగా 80 ప్రత్యేక శిబిరాల ద్వారా 5,5 36 కుటుంబాలను నమోదు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. నెల రోజుల్లోగా అర్హులైన కు టుంబాల నమోదు ప్రక్రియ ను పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పా రు. ఈ పథకంలో నమోదు చేసుకునేందుకు కుటుంబ సభ్యులు ఓటరు గుర్తింపు కార్డు లేదా రేషన్ కార్డు, ఆ ధార్ కార్డు, మొబైల్ నంబర్ తో గ్రామస్థాయిలో ఏర్పాటు చేసిన ప్రత్యేక శిబిరాలకు హాజరైతే సరిపోతుందని స్ప ష్టం చేశారు. ఇందుకోసం మీసేవ కేంద్రాలకు వెళ్లాల్సి న అవసరం లేదని తెలిపా రు. కుటుంబ యజమాని మరణించిన సందర్భంలో నామినీకి రూ.5 లక్షల బీ మా ఆర్థిక సహాయం అందిం చే ఈ పథకంలో అర్హులైన ప్రతి కుటుంబం నమోదు చే సుకోవాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.అనంతరం ముఖ్య అతిథులు పలువురు లబ్ధి దారులకు నూతన చేయూత పెన్షన్ మంజూరు పత్రాలు, ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పత్రాలను అంద జేశారు. ప్రభుత్వ సంక్షేమ ప థకాల ద్వారా లబ్ధి పొందు తున్న వారు వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూ చించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మ న్ మల్లెపూల నర్సయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, స్థానిక సర్పం చ్ పరచ సాయన్న, డీఆర్టీఓ రవీందర్ రాథోడ్, తహసీల్దా ర్ శ్యాంసుందర్, ఎంపీడీవో మహేందర్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతి నిధులు, లబ్ధిదారులు, స్థానిక ప్రజలు తదితరులు పా ల్గొన్నారు.

రిమ్స్ బాధిత కుటుంబానికి అండగా నిలిచిన కలెక్టర్

రాజర్షి షాకు కృతజ్ఞతలు తెలిపిన బాదితులు

ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 21,(ప్రజా జ్యోతి) రిమ్స్‌లో కవల శిశువులను కోల్పోయిన బోరేకర్ సునీత కుటుంబానికి ఉద్యోగం క ల్పించడంతో పాటు ఇందిర మ్మ ఇల్లు మంజూరు చేసి అండగా నిలిచిన జిల్లా కలె క్టర్ రాజర్షి షాకు టీ పీసీసీ ఎస్సీ డిపార్ట్‌మెంట్ చైర్మన్ కవ్వంపల్లి సత్యనారాయణ కృతజ్ఞతలు తెలిపారు.ఈ మేరకు టీపీసీసీ ఎస్సీ డిపా ర్ట్‌మెంట్ వైస్ చైర్మన్, ఆది లాబాద్ పార్లమెంట్ ఇన్ చా ర్జి దుర్గం శేఖర్, నాయకులు, దళిత సంఘాల ప్రతినిధు లు కలెక్టర్‌ను కలిసి అభి నందించారు. కష్టకాలంలో బాధిత కుటుంబానికి ఉపాధి, సొంతింటి భరోసా క ల్పించడం అభినందనీయ మని కొనియాడారు.ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు పరమే శ్వర్, మేకల జితేందర్, ప్రజ్ఞ శీల్, జితేందర్ సోంకాంబ్లె తదితరులు పాల్గొన్నారు.



అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ ఫలాలు







ప్రజా ప్రభుత్వ లక్ష్యం

ప్రభుత్వ సలహాదారు పి. సుదర్శన్ రెడ్డి

ఆదిలాబాద్ పట్టణంలో 3 వేల మందికి కొత్త చేయూత పింఛన్లు

జిల్లావ్యాప్తంగా 14,549 మంది అర్హుల గుర్తింపు

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకంలో తొలిరోజే 5,536 కుటుంబాల నమో దు

ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 21,(ప్రజా జ్యోతి) అర్హులైన ప్రతి పేద కుటుం బానికి ప్రభుత్వ సంక్షేమ ప థకాల ఫలాలు అందించి ఆ ర్థిక, సామాజిక భద్రత క ల్పించడమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ప్రభుత్వ సలహాదారు పి. సుదర్శన్ రెడ్డి అన్నారు. గతంలో వివి ధ కారణాలతో పింఛన్లు పొందలేక ఇబ్బందులు ప డుతున్న అర్హులను గుర్తించి కొత్తగా చేయూత పింఛన్లు మంజూరు చేస్తున్నట్లు తెలి పారు. శనివారం ఆదిలాబాద్ పట్టణంలోని ఎస్టీయూ భవన్ హాల్‌లో గ్రామీణాభి వృద్ధి, మున్సిపల్ శాఖల ఆధ్వర్యంలో నిర్వహించిన చేయూత పింఛన్ల మంజూ రు పత్రాల పంపిణీ కార్య క్ర మానికి ప్రభుత్వ సలహాదా రు పి. సుదర్శన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఎమ్మెల్యే పాయల్ శంకర్ ముఖ్య అతి థులుగా హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలన చేసి కార్య క్రమాన్ని ప్రారంభించిన అ నంతరం రాష్ట్ర గీతం జయజయహే తెలంగాణను ఆల పించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారు మా ట్లాడుతూ గత ప్రభుత్వ హ యాంలో వివిధ కారణాలతో పింఛన్లు అందక ఇబ్బందు లు పడుతున్న వృద్ధులు, ఒంటరి మహిళలు, దివ్యాం గులు, అనారోగ్యంతో బాధ పడుతున్న నిరుపేదలను గు ర్తించేందుకు ప్రత్యేక సర్వే ని ర్వహించినట్లు తెలిపారు. పింఛన్ల కోసం దరఖాస్తుల ను పరిష్కరించి అర్హులకు పింఛన్లు మంజూరు చేసి న ట్లు వెల్లడించారు. ఎన్నో ఏ ళ్లుగా పింఛన్ కోసం ఎదురు చూస్తున్న పేదలకు ప్రభు త్వం అండగా నిలుస్తోంద న్నారు. ప్రజా సమస్యల ప రిష్కారంలో పార్టీలకు అతీ తంగా ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించా రు. ఏ శాఖలోనైనా ప్రజలకు ఇబ్బందులు ఎదురైతే వాటిని గుర్తించి సత్వర పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించినప్పుడే ప్రభుత్వా నికి, ప్రజాప్రతినిధులకు మంచి పేరు వస్తుందని పేర్కొ న్నారు.గత పదేళ్లుగా కొత్త రేషన్ కార్డుల కోసం ఎదురు చూస్తున్న అర్హులకు ప్రభు త్వం కార్డులు మంజూరు చేస్తోందన్నారు. పేదలకు సన్న బియ్యం పంపిణీ, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, గృహ వినియో గానికి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ వంటి పథ కాలను అమలు చేస్తున్నట్లు వివరించారు. నిరుపేదల సొంతింటి కల నెరవేర్చేందు కు ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద రూ.5 లక్షల ఆర్థిక సా యం అందిస్తున్నామని తెలి పారు. సంక్షేమ పథకాల అ మలులో రాజకీయ వివక్షకు తావులేకుండా అర్హులందరి కీ ప్రాధాన్యం ఇస్తున్నట్లు స్ప ష్టం చేశారు.మహిళల ఆర్థిక స్వావలంబనకు ప్రభుత్వం ప్రాధాన్యమిస్తోందని, డ్వాక్రా మహిళలు కుట్టే పాఠశాల యూనిఫాంలకు గతంలో మీటరుకు రూ.50 చెల్లించ గా ప్రస్తుతం రూ.75కు పెం చినట్లు తెలిపారు. భవిష్య త్తులో మహిళలకు నాణ్య మైన చీరలు, పిల్లలకు దుస్తులు అందించే చర్యలు చే పడతామన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ఉన్న తంగా చదివించాలని, విద్య ద్వారానే కుటుంబాలు, స మాజం అభివృద్ధి చెందుతా యని సూచించారు.జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడు తూ ముఖ్యమంత్రి, పంచా యతీరాజ్ శాఖ మంత్రి ఆదే శాల మేరకు దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న పింఛన్ దరఖాస్తుల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు తెలిపారు. జిల్లాలో కొత్త పిం ఛన్ల కోసం సుమారు 15 వే ల దరఖాస్తులు అందగా, క్షే త్రస్థాయిలో సమగ్రంగా పరి శీలించి 14,549 మంది అర్హులను గుర్తించినట్లు వెల్ల డించారు.దివ్యాంగులకు సదరం ధ్రువపత్రాలు అం దించేందుకు జిల్లావ్యాప్తంగా 28 ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించినట్లు తెలిపారు. కొన్ని ధ్రువపత్రాలు ఇంకా పెండింగ్‌లో ఉన్నాయని, వా టి పరిష్కారానికి మరో వా రం నుంచి 15 రోజుల్లో ప్ర త్యేక శిబిరాలు నిర్వహించి అర్హులందరికీ ధ్రువపత్రాలు అందజేస్తామన్నారు. పెండిం గ్ ప్రక్రియను పూర్తి చేసి వ చ్చే నెల నుంచి అర్హులకు పింఛన్లు అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు వివరిం చారు. రాష్ట్ర ప్రభుత్వం ప్ర తిష్ఠాత్మకంగా అమలు చేస్తు న్న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని జిల్లా లో ప్రారంభించినట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లావ్యాప్తంగా 80 నమోదు శిబిరాలు ఏ ర్పాటు చేయగా, తొలిరోజే 5,536 కుటుంబాలను న మోదు చేసినట్లు వెల్లడించా రు. కుటుంబ యజమాని మరణించిన సందర్భంలో నామినీలకు రూ.5 లక్షల బీమా పరిహారం అందేలా ఈ పథకాన్ని రూపొందించి నట్లు వివరించారు. ఆదిలాబాద్ మున్సిపాలిటీ పరిధిలోనూ నాలుగు శిబిరాలను ప్రారంభించి విడతలవారీగా అన్ని వార్డులు, కాలనీల్లో నమోదు ప్రక్రియ కొనసాగిస్తు న్నట్లు తె...తెలిపారు. వార్డు అధి కారులు, డేటా ఎంట్రీ ఆపరే టర్లు, వార్డు కౌన్సిలర్లు, సూ పర్‌వైజర్ల సమక్షంలో నమో దు చేపడుతున్నామన్నారు. అర్హులైన కుటుంబాలు రేష న్ కార్డు, ఆధార్ కార్డు, మొ బైల్ నంబరుతో పాటు కు టుంబ యజమాని, నామినీ వివరాలను నమోదు కోసం తీసుకురావాలని సూచించా రు. బీమా మొత్తంలో నామి నీలకు కేటాయించాల్సిన వాటాలను కూడా నమోదు చేసుకునే అవకాశం ఉంద న్నారు. నమోదు పూర్తయిన అనంతరం సంబంధిత మొ బైల్ నంబరుకు ట్రాన్సాక్షన్ ఐడీ సందేశం వస్తుందని వి వరించారు. ఎన్నికల తర్వా త ఏ పార్టీ అధికారంలోకి వ చ్చినా ప్రభుత్వం ప్రజలంద రిదని, ఓటు వేసిన వారితో పాటు ఓటు వేయని వారికి కూడా సమానంగా సేవ చే యాల్సిన బాధ్యత ప్రజాప్ర తినిధులపై ఉందని ఎమ్మె ల్యే పాయల్ శంకర్ అన్నా రు. రాజకీయాలకు అతీతంగా ప్రజా సమస్యల పరిష్కా రమే తన ప్రథమ కర్తవ్యమన్నారు.భర్తను కోల్పోయిన మహిళలు, దివ్యాంగులు, తలసేమియా బాధితులు, కిడ్నీ వ్యాధిగ్రస్తులు, డయా లసిస్ చేయించుకుంటున్న నిరుపేదలు ఎదుర్కొంటున్న ఆర్థిక, ఆరోగ్య సమస్యలుఎంతో బాధాకరమన్నారు. ఇలాంటి వారికి పింఛన్ ఎంతో అండగా నిలుస్తుందని పేర్కొన్నారు. గత ఏడెనిమి దేళ్లుగా కొత్త పింఛన్ల కోసం ఎదురుచూస్తున్న సుమారు నాలుగున్నర లక్షల మంది అర్హులకు పింఛన్లు మంజూ రు కావడం సంతోషకరమ న్నారు. పింఛన్ కేవలం ఆర్థి క సాయం మాత్రమే కాదని, వృద్ధులు, దివ్యాంగులు, అభాగ్యులు ఆత్మగౌరవం తో జీవించేందుకు కల్పించే భరోసా అని అభిప్రాయపడ్డారు.రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై అ సెంబ్లీలో చర్చ జరిగినప్పటి కీ, పేదల కష్టాలు, అవసరా లను దృష్టిలో ఉంచుకొని అ ర్హులందరికీ సంక్షేమ పథకా లు అందించాల్సిన అవసరా న్ని సభలో ప్రస్తావించినట్లు తెలిపారు. ప్రజల సమస్యల ను ప్రభుత్వం దృష్టికి తీసుకె ళ్లి పరిష్కారానికి కృషి చేయ డం ప్రజాప్రతినిధిగా తన బా ధ్యత అన్నారు.ఆదిలాబాద్ జిల్లాను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు పార్టీలకు అతీతంగా ముఖ్య మంత్రి, మంత్రులు, కేంద్ర ప్ర భుత్వ పెద్దలు, ప్రధానమం త్రిని కలిసి నియోజకవర్గ నికి అవసరమైన నిధులు, అభివృద్ధి పనుల కోసం కృ షి చేస్తున్నట్లు పాయల్ శంక ర్ తెలిపారు. ఆదిలాబాద్ లో విమానాశ్రయం ఏర్పా టు, పారిశ్రామిక పార్కు అ భివృద్ధి వంటి కీలక అంశాల సాధనకు నిరంతరం ప్రయ త్నిస్తున్నానన్నారు.జిల్లాకు పరిశ్రమలు వస్తే యువతకు స్థానికంగానే ఉపాధి అవ కా శాలు పెరుగుతాయని, ఆర్థి కాభివృద్ధికి బాటలు పడ తాయని పేర్కొన్నారు. తన పై ఎవరెన్ని విమర్శలు చేసి నా పట్టించుకోనని, ఆదిలా బాద్ అభివృద్ధి చెందడం, ప్ర జల జీవితాల్లో మార్పు రావ డమే తనకు ముఖ్యమన్నారు. రాజకీయ విభేదాలను పక్కనపెట్టి ప్రజాప్రతినిధు లు, అధికారులు, ప్రజలు స మన్వయంతో పనిచేస్తే జిల్లాను అభివృద్ధిలో ముందంజలో నిలపవచ్చన్నారు. ప్రజా సంక్షేమం, నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యాలుగా నిరంత రం పనిచేస్తానని స్పష్టం చే శారు.మున్సిపల్ చైర్‌పర్సన్ బండారి అనూష మాట్లాడు తూ భర్తలను కోల్పోయి, ఆర్థిక ఇబ్బందులతో ఏళ్లుగా పింఛన్ కోసం ఎదురుచూ స్తున్న నిరుపేద మహిళలకు చేయూత పింఛన్లు ఎంతో ఆసరాగా నిలుస్తాయని అ న్నారు.ఆదిలాబాద్ పట్టణం లో సుమారు మూడు వేల మందికి కొత్త పింఛన్లు మం జూరు కావడం సంతోషకర మన్నారు.పట్టణంలో ఇంకా అనేక నిరుపేద కుటుంబా లు సొంత ఇళ్లు లేక ఇబ్బం దులు పడుతున్నాయని, ఇ ప్పటివరకు ఇళ్లు పొందని అర్హులైన కుటుంబాలకు ఇం దిరమ్మ ఇళ్లు మంజూరు చే సి ఆదుకోవాలని ప్రభుత్వ పెద్దలను కోరారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ వారి అవసరాలకు అ నుగుణంగా సంక్షేమ కార్యక్ర మాలను ప్రభుత్వం చేపడు తోందని తెలిపారు. పేదల సంక్షేమానికి కృషి చేస్తున్న ముఖ్యమంత్రి, మంత్రివర్గ స భ్యులకు కృతజ్ఞతలు తెలి పారు.ఆదిలాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీ కాంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను అర్హులైన లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.అనంతరం ఇం దిరమ్మ కుటుంబ జీవిత బీ మా పథకంలో నమోదు చే సుకున్న లబ్ధిదారులకు అతిథులు పథకం బ్రోచర్లను అం దజేశారు. చేయూత పింఛ న్లు మంజూరైన లబ్ధిదారుల కు ప్రభుత్వ సలహాదారు పి. సుదర్శన్ రెడ్డి, కలెక్టర్ రాజర్షి షా, ఎమ్మెల్యే పాయల్ శంకర్, మున్సిపల్ చైర్‌పర్స న్ బండారి అనూష, మార్కె ట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి, మంజూరు ప త్రాలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రం థాలయ సంస్థ చైర్మన్ డాక్టర్ మల్లెపూల నరసయ్య, ఉర్దూ అకాడమీ చైర్మన్ తహర్బిన్ అందన్, ఆత్మ చైర్మన్ సంతోష్, అదనపు కలెక్టర్ ఆర్.ఎస్. చిత్ర, ఆర్డీఓ జగ దీశ్వర్ రావు, డీఆర్‌డీఏ పీడీ రాథోడ్ రవీందర్, ము న్సిపల్ కమిషనర్ జగదీ శ్వర్ గౌడ్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధు లు, వార్డు కౌన్సిలర్లు, సర్పం చులు, లబ్ధిదారులు తదిత రులు పాల్గొన్నారు.

ఖానాపూర్ లో కన్నుల పండుగగా శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవం







ముఖ్య అతిది గా హాజరైన ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్.

శ్రీనివాస కళ్యాణ విశిష్టతను తెలియ చేసిన వేద పండితులు చక్రపాణి నరసింహమూర్తి.

ఖానాపూర్ నవంబర్ 21 (ప్రజా జ్యోతి) ఉత్తర వాహిని పవిత్ర గౌతమి నది తీర ప్రాంతమైన నిర్మల్ జిల్లా ఖానాపూర్ శ్రీ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ఈనెల 20 శుక్రవారం పరాభవన సంవత్సరం కార్తీకమాస శుద్ధ ఏకాదశి రోజు ప్రారంభమై 21 శనివారం బ్రహ్మోత్సవాలలో భాగంగా భక్తిశ్రద్ధలతో, అంగరంగ వైభవంగా శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం కన్నుల పండుగగా నిర్వహించారు. యజ్ఞాచార్యులు చక్రపాణి నరసింహమూర్తి, వేద పండితులు నిమ్మగడ్డ సందీప్ శర్మల ఆధ్వర్యంలో జరుపగా ముఖ్యఅతిథిగా ఖానాపూర్ శాసనసభ్యులు పటేల్ హాజరై స్వామివారి కల్యాణాన్ని తిలకించి తీర్థప్రసాదాలు స్వీకరించి ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు శనివారం ఉదయం పండితులు నరసింహమూర్తి సందీప్ శర్మలు యాగశాల ప్రవేశం, అగ్ని ప్రతిష్ఠ, యజ్ఞం నిర్వహించారు. అనంతరం పండితుల మంత్రోచ్ఛారణలు, సన్నాయి వాయిద్యాలు, మంగళవాయిద్యాల నడుమ గరుడ ఆవాహనం చేసి, గరుడపెళ్ళి నిర్వహించారు. అనంతరం స్వామివారి ఎదుర్కోలు లో బాగంగా తిమ్మాపూర్ పద్మశాలి సంఘం తరపున అందించిన స్వామివారి వివాహ నూతన వస్త్రాలు, పుస్తెలు, మట్టెలు ఎదుర్కున్నారు. ఊరేగింపుగా స్వామివారిని పల్లకి లో పట్టణములో ఊరేగించి ఆలయ ప్రవేశ అనంతరం పెళ్లి తంతును నిర్వహించారు. అనంతరం మహా అన్నదానాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శాసన సభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ పాల్గొనగా, ఆలయ కమిటీ తరపున పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. మాజీ ఎమ్మెల్యే రేఖా శ్యామ్ నాయక్, ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్ అంకం మౌనిక మహేందర్, ఆత్మ కమిటీ అధ్యక్షులు తోట సత్యం, మాజీ సర్పంచ్ కల్వకుంట్ల నారాయణ, గ్రామ అభివృద్ధి అధ్యక్షులు బి.సి.రాజన్న, ఆలయ కమిటీ అధ్యక్షులు అడ్డగట్ల రాజన్న, ప్రధాన కార్యదర్శి పోలంపెల్లి రమేష్, కోశాధికారి ఉషకోల సుధాకర్, ఉపాధ్యక్షులు తుమ్మనపెల్లి లక్ష్మణ్, లింగాల రాము, సంయుక్త కార్యదర్శి నడిమెట్ల రమేష్, సభ్యులు లింగాల లక్ష్మణ్, రామ్ చిన్న భీమన్న, వెన్నం అంజయ్య,సాంబారు ఎల్లప్ప, పద్మావతి నగర్ యూత్ అధ్యక్షులు కుందారపు లక్ష్మీ నారాయణ, రామ్ అన్వేష్, బొప్పరపు ధనుష్, ఆడేపు శ్రీనివాస్, రాజేష్‌లు పూజలు నిర్వహించారు.స్వామి, అమ్మవార్ల విగ్రహాలను పట్టువస్త్రాలు, బంతిపూల మాలలతో సుందరంగా అలంకరించి శాస్త్రోక్తంగా కళ్యాణ క్రతువును నిర్వహించారు. కలియుగ దైవమైన శ్రీ వెంకటేశ్వర స్వామి కృపతో నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో విలసిల్లాలని, పాడిపంటలతో ప్రాంతం సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా యజ్ఞాచార్యులు చక్రపాణి నరసింహమూర్తి ప్రసంగిస్తూ వేద మంత్రాల అర్థాన్ని వివరిస్తూ, ఆకాశరాజు కుమార్తె పద్మావతి దేవికి, శ్రీనివాసునికి జరిగిన దివ్య కళ్యాణ ఘట్టాలను ఆయన కళ్లకు కట్టినట్లు వివరించారు.లోక కళ్యాణం కోసం, భక్తులను అనుగ్రహించడం కోసం సాక్షాత్తు శ్రీమహావిష్ణువే వెంకటేశ్వర స్వామిగా భువిపై అవతరించారు. శుభముహూర్త వేళ స్వామివారి కళ్యాణాన్ని కనులారా వీక్షించిన వారికి సకల పాపాలు తొలగిపోయి, ఐశ్వర్యం, సుఖశాంతులు లభిస్తాయి అని ఆయన తన ప్రసంగంలో పేర్కొన్నారు. కళ్యాణ వేదిక వద్ద పసుపు తెర పట్టి జీలకర్ర-బెల్లం, మాంగళ్యధారణ, తలంబ్రాల వేడుకలను అత్యంత వైభవంగా జరిపించారు. ఈ వేడుకను వీక్షించేందుకు పరిసర ప్రాంతాల నుండి మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో తరలిరావడంతో ఆలయ ప్రాంగణం గోవింద నామస్మరణ తో మార్మోగింది. కార్యక్రమం అనంతరం భక్తులందరికీ తీర్థప్రసాదాలతో పాటు భారీ ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కళ్యాణ అనంతరంస్వామి దర్శనానికి భక్తులు బారులుతీరారు

రాజుర విద్యార్థుల ఆపన్నహస్తం

అనాథ ఆశ్రమానికి పదివేల విరాళం గమనార్హం

ఖానాపూర్, నవంబర్ 21 (ప్రజా జ్యోతి): ఖానాపూర్ మండలంలోని రాజుర గ్రామంలో రవి హై స్కూల్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో అనాథ వృద్ధాశ్రమం కోసం 10వెల 923 రూపాయలు సమకూర్చి చున్నారు విద్యార్థులు బహుకరించడం గమనార్హం ఆ పాఠశాల ఉపాధ్యాయ బృందం మాట్లాడుతూ మనసుంటే మార్గం ఉంటుంది, ఆ మనసు చిన్న పిల్లలదైతే, అందులో స్వార్థం లేని స్వచ్ఛమైన ప్రేమ ఉంటుంది. నేటి కాలంలో తోబుట్టువులే తల్లిదండ్రులను భారంగా భావించి వృద్ధాశ్రమాలలో వదిలేస్తున్న పరిస్థితులు మనం చూస్తున్నాం. కన్న బిడ్డల ప్రేమకు దూరమై, ఆదరణ కోసం ఎదురుచూస్తున్న ఆ పండు టాకులకు నేడు ఈ చిన్నారులు తమ చిట్టి చేతులతో అండగా నిలిచారు. తమ చిన్న చిన్న అవసరాలను, కోరికలను పక్కనపెట్టి తమ పాకెట్ మనీని, దాచుకున్న డబ్బులను ఒక దగ్గర చేర్చి ఆ అనాథ వృద్ధాశ్రమం



కోసం అక్షరాల 10వేల తొమ్మిది వందల ఇరవై మూడు సమాజానికి ఇస్తున్న ఒక గొప్ప సందేశం అన్నారు, వయస్సు లో చిన్న వారైనా ఆలోచనలో ఎంతో ఎత్తుకు దయార్ద్ర హృదయంతో ఎదిగిన ఈ విద్యార్థులకు ఇంతటి మంచి సంస్కారాన్ని నింపిన తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు హృదయపూర్వక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుల బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం నమోదు ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలి

అర్హులైన ప్రతి కుటుంబానికి బీమా అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలి

---జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్

మెదక్ : ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకంలో అర్హులైన లబ్ధిదారుల నమోదు ప్రక్రియను ఎలాంటి తప్పులకు తావులేకుండా, పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ పథకం అమలులో భాగంగా స్పెషల్ ఆఫీసర్లు, ఎంపీడీవోలు, ఎంపీవోలు, తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లతో గూగుల్ మీట్ ద్వారా సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...అధికారులు ప్రతి లబ్ధిదారుడి వివరాలను సంబంధిత పోర్టల్‌లో జాగ్రత్తగా నమోదు చేయాలని సూచించారు. నమోదు ప్రక్రియలో రేషన్ కార్డు, ఆధార్ కార్డు, మొబైల్ ఫోన్ నంబర్ కీలకమని, ఈ వివరాలను తప్పనిసరిగా సరిచూసుకోవాలని తెలిపారు.ఎవరి పేరుపై జీవిత బీమా నమోదు చేయించుకోవాలనుకుంటున్నారో కుటుంబ సభ్యుల నుంచి స్పష్టమైన వివరాలు సేకరించాలని సూచించారు. ఒక కుటుంబంలో ఒక వ్యక్తికి మాత్రమే బీమా పొందే అవకాశం ఉన్నందున అర్హులైన వ్యక్తిని కుటుంబ సభ్యుల సమ్మతితో గుర్తించాలన్నారు. మా నమోదు చేసుకునే వ్యక్తి తప్పనిసరిగా నమోదు కేంద్రానికి స్వయంగా హాజరుకావాలని స్పష్టం చేశారు.

ఓఆర్ఆర్‌పై ఘోర రోడ్డు ప్రమాదం

హైదరాబాద్ : హైదరాబాద్‌లోని రాజేంద్రనగర్ పరిధిలో హిమాయత్ సాగర్ ఓఆర్ఆర్‌పై ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. హెచ్ఎండీఏ చేపట్టిన రోడ్డు పనుల్లో భాగంగా నిర్వహించిన బ్లాస్టింగ్ ప్రమాదానికి కారణమైనట్లు తెలుస్తోంది. బ్లాస్టింగ్ కారణంగా రాళ్లు రోడ్డుపై చెల్లాచెదురుగా పడటంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. గచ్చిబౌలి నుంచి శంషాబాద్ వెళ్లే మార్గంలో ఓఆర్ఆర్‌పై రాళ్లను గమనించకుండా వేగంగా వచ్చిన కార్లు ఒకదానికొకటి ఢీకొన్నాయి. ఈ క్రమంలో వరుసగా నాలుగు కార్లు ప్రమాదానికి గురయ్యాయి. ఈ ఘటనలో పలువురు వాహనదారులు గాయపడ్డారు. ఇద్దరికి కాళ్లు ఫ్రాక్చర్ కాగా, మరో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను అంబులెన్స్‌ల ద్వారా సమీపంలోని ఆసుపత్రులకు తరలించారు. ప్రమాదానికి గురైన వాహనాలను రోడ్డు పక్కకు తొలగించి ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించే ప్రయత్నం చేశారు.ఈ ప్రమాదం కారణంగా ఓఆర్ఆర్‌పై సుమారు రెండు కిలోమీటర్ల మేర భారీగా ట్రాఫిక్ నిలిచిపోయింది. వాహనాలు బారులు తీరడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. రోడ్డు పనులు చేపట్టే సమయంలో తగిన భద్రతా చర్యలు తీసుకోకపోవడమే ప్రమాదానికి కారణమని వాహనదారులు మండిపడుతున్నారు. బ్లాస్టింగ్ సమయంలో వాహనాల రాకపోకలను ఎందుకు నియంత్రించలేదనే ప్రశ్నలు వ్యక్తమవుతున్నాయి. ఘటనపై పోలీసులు వివరాలు సేకరిస్తున్నారు.

ఆత్మరక్షణ కోసం తుపాకి పట్టాలి

హైదరాబాద్ : భవిష్యత్తులో దేశంలో హిందువుల మనుగడ ప్రశ్నార్థకంగా మారే ప్రమాదం ఉందని గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. రాబోయే భద్రతా ముప్పులను ఎదుర్కొనేందుకు ప్రతి ఒక్కరూ స్వీయ రక్షణ పద్ధతులను నేర్చుకోవాలని పిలుపునిచ్చారు. చట్టప్రకారం అనుమతులు పొంది ప్రతి హిందువు తప్పనిసరిగా లైసెన్స్‌డ్ తుపాకీని దగ్గర ఉంచుకోవాలని అన్నారు. ఈ మేరకు ఆయన మాట్లాడిన వీడియో దృశ్యాలు ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా చక్కర్లు కొడుతున్నాయి.ప్రపంచవ్యాప్తంగా ముస్లింల జనాభా నానాటికీ పెరిగిపోతోందని రాజాసింగ్ తన వీడియోలో ప్రస్తావించారు. దీనివల్ల కాలక్రమేణా భారతదేశంలో హిందువుల ఉనికికి, భద్రతకు పెను సవాలు ఎదురవుతుందని వ్యాఖ్యానించారు. అలాంటి అనిశ్చిత పరిస్థితులు ఉత్పన్నమైనప్పుడు సమాజం ఎలా తట్టుకుంటుందని ప్రశ్నించారు. ఈ పరిణామాలను దృష్టిలో ఉంచుకుని ప్రజలు ఇప్పటి నుంచే తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ఎలాంటి విపత్కర పరిస్థితులు తలెత్తినా ధీటుగా ఎదుర్కొనేందుకు సంసిద్ధంగా ఉండాలన్నారు.ఆత్మరక్షణ కోసమే తుపాకులు కొనుగోలు చేయాలని చెప్పిన ఆయన, దానికి సంబంధించి చట్టబద్ధమైన నిబంధనలను పాటించాలని గుర్తుచేశారు. ఈ వీడియో నెట్టింట బయటకు రావడంతో తీవ్ర దుమారం చెలరేగింది. ఒక ప్రజాప్రతినిధి బహిరంగంగా ఇలాంటి పిలుపునివ్వడంపై రాజకీయ పక్షాలు, సామాజిక వర్గాల్లో భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ప్రస్తుతం ఈ వ్యవహారం రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

24 గంటల్లోనే రూ.31,000 కోట్లకు పైగా వసూలు చేసిన జీటీఏ 6

హైదరాబాద్ : ప్రపంచ వీడియో గేమింగ్ చరిత్రలో కనీవినీ ఎరుగని సరికొత్త రికార్డు నమోదైంది. అత్యంత భారీ అంచనాల నడుమ విడుదలైన యాక్షన్-అడ్వెంచర్ గేమ్ 'గ్రాండ్ తెఫ్ట్ ఆటో 6' (జీటీఏ 6) ప్రపంచ వినోద రంగాన్ని షేక్ చేసింది. విడుదలైన కేవలం 24 గంటల వ్యవధిలోనే ఏకంగా 3.79 బిలియన్ డాలర్ల (సుమారు రూ.31,000 కోట్లపైనే) అంతర్జాతీయ అమ్మకాలను సాధించింది. గతంలో తన మునుపటి వెర్షన్ 'జీటీఏ 5' పేరిట ఉన్న రికార్డును ఇది బద్దలు కొట్టింది. వినోద రంగ చరిత్రలోనే అతిపెద్ద విడుదలలో ఒకటిగా సరికొత్త మైలురాయిని లిఖించింది.ప్రీ-రిలీజ్ బుకింగ్స్, మొదటి రోజు కొనుగోళ్ల ద్వారా ప్రపంచవ్యాప్తంగా దాదాపు 3.25 కోట్ల కాపీలు అమ్ముడైనట్లు గేమ్ డెవలపర్ రాక్‌స్టార్ గేమ్స్ అధికారికంగా వెల్లడించింది. 2013లో విడుదలైన 'జీటీఏ 5' మొదటి రోజు సాధించిన 800 మిలియన్ డాలర్ల ఆదాయంతో పోలిస్తే ఇది దాదాపు ఐదు రెట్లు ఎక్కువ కావడం విశేషం. అంతేకాకుండా హాలీవుడ్ చలనచిత్ర చరిత్రలో సంచలనం సృష్టించిన 'అవెంజర్స్: ఎండ్‌గేమ్' జీవితకాల ప్రపంచ బాక్సాఫీస్ వసూళ్లను (2.94 బిలియన్ డాలర్లు) కేవలం ఒక్క రోజులోనే ఈ గేమ్ దాటేసి సరికొత్త సంచలనం సృష్టించింది.కల్పిత వైస్ సిటీ నేపథ్యంలో లూసియా, జాసన్ బ్లిట్జ్ అనే నేర పాత్రల చుట్టూ ఈ గేమ్ కథనం సాగుతుంది. రాక్‌స్టార్ గేమ్స్ మాతృ సంస్థ టేక్-టూ ఇంటరాక్టివ్ ఈ గేమ్‌ను దాదాపు 1 బిలియన్ డాలర్ల భారీ బడ్జెట్‌తో నిర్మించింది. దీన్ని ఆడేందుకు ప్రపంచవ్యాప్తంగా గేమర్లు తమ ఉద్యోగాలకు ప్రత్యేక సెలవులు పెట్టడంతో పాటు, తమకు అంతరాయం కలిగించకుండా కుటుంబ సభ్యులతో ముందస్తు ఒప్పందాలు చేసుకుంటున్నారంటే క్రేజ్ ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. పీసీ వెర్షన్‌తో పాటు ఆన్‌లైన్ మల్టీప్లేయర్ సదుపాయాలు 2027 నాటికి అందుబాటులోకి రావచ్చని మార్కెట్ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

మంత్రి శ్రీధర్ బాబు ఓఎస్డీ పేరుతో భారీ మోసం..

ప్రభుత్వ ఉద్యోగాల పేరుతో రూ.50 లక్షలు కాజేసిన కేటుగాడు!

హైదరాబాద్ : తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు ఓఎస్డీ గా చలామణి అవుతూ జాబ్ కోసం చూస్తున్న నిరుద్యోగులను మోసం చేసిన ఘటన తాజాగా వెలుగులోకి వచ్చింది. మంత్రి ఓఎస్డీగా అవతారమెత్తిన కొలుగూరి రవికిరణ్ అనే చీటర్, ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తానని నమ్మించి నిరుద్యోగుల నుంచి ఏకంగా రూ.50.87 లక్షలు కాజేశాడు. ఈ వ్యవహారంపై పరిశ్రమల శాఖ ప్రిన్సిపాల్ సెక్రెటరీ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో నిందితుడిపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

నకిలీ ఓఎస్డీ ఐడీ కార్డులు, నకిలీ ప్రభుత్వ నియామక ఉత్తర్వులను సృష్టించి నిందితుడు నిరుద్యోగులను, ప్రభుత్వ ఉద్యోగ పరీక్షలు రాస్తున్న అభ్యర్థులను బురిడీ కొట్టించాడు. అంతేకాకుండా, అసలైన ప్రభుత్వ వెబ్‌సైట్లను పోలిన నకిలీ పోర్టల్స్‌ను రూపొందించి నిరుద్యోగులకు పూర్తి నమ్మకం కలిగించాడు. టీచర్, మున్సిపల్ అటెండర్, ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్, రికార్డ్ అసిస్టెంట్ వంటి ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తానని నమ్మించి మొత్తం నలుగురు బాధితుల నుంచి రూ.50.87 లక్షలు వసూలు చేసినట్లు ఫిర్యాదులో స్పష్టంగా పేర్కొన్నారు.మోసపోయిన బాధితులు నేరుగా మంత్రి కార్యాలయానికి వెళ్లి ఫిర్యాదు చేయడంతో ఈ భారీ మోసం బట్టబయలైంది. నిందితుడు సృష్టించిన నకిలీ వెబ్‌సైట్లు, డిజిటల్ ఆధారాలు, బ్యాంకు లావాదేవీలపై సమగ్ర దర్యాప్తు జరిపించాలని అధికారులు పోలీసులను కోరారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు లోతుగా దర్యాప్తు చేస్తున్నారు.

ఐఐటీ ఖరగ్‌పూర్‌కు 5 మిలియన్ డాలర్లు

హైదరాబాద్ : ప్రముఖ టెక్ దిగ్గజం గూగుల్, ఐఐటీ ఖరగ్‌పూర్‌కు భారీ ఆర్థిక మద్దతు ప్రకటించింది. ఇన్‌స్టిట్యూట్‌లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఆధారిత పరిశోధనలను వేగవంతం చేసేందుకు 5 మిలియన్ డాలర్ల (సుమారు రూ.46.34కోట్లు) నిధులను అందించనున్నట్లు గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్ శనివారం తెలిపారు. ఈ సహకారంతో భారతీయ భాషలు, వ్యవసాయం, విద్య వంటి రంగాల్లో ఐఐటీ చేస్తున్న పరిశోధనలకు మరింత ఊపు వస్తుందని ఆయన అన్నారు.ఐఐటీ ఖరగ్‌పూర్ పూర్వ విద్యార్థి అయిన సుందర్ పిచాయ్, తమ సంస్థ అందిస్తున్న ఈ సాయంపై స్పందించారు. ఏఐ ప్రయోజనాలు దేశంలోని ప్రతి ఒక్కరికీ అందాలన్న ప్రధాని నరేంద్ర మోదీ దార్శనికతను అమలు చేయడంలో ఇలాంటి కార్యక్రమాలు సహాయపడతాయని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ నిధులను మూడు ప్రధాన రంగాలపై కేటాయించనున్నారు. అత్యాధునిక ఏఐ పరిశోధనలు, విద్యార్థులకు అవకాశాలు కల్పించడం, సంస్థలో ఏఐ సామర్థ్యాన్ని పెంచడం వంటి వాటికి ఈ మొత్తాన్ని వినియోగిస్తారు.ఈ చొరవలో భాగంగా ఐఐటీ ఖరగ్‌పూర్ పరిశోధకులు, విద్యార్థులు వాస్తవ ప్రపంచ సవాళ్లను పరిష్కరించే ప్రాజెక్టులను చేపడతారు. భారతదేశాన్ని గ్లోబల్ ఇన్నోవేషన్ హబ్‌గా మార్చే ప్రయత్నంలో భాగంగా ప్రపంచ టెక్ కంపెనీలు, విద్యాసంస్థలు ఏఐ రంగంలో పెట్టుబడులు పెంచుతున్న తరుణంలో ఈ ప్రకటన ప్రాధాన్యం సంతరించుకుంది.విద్యాసంస్థలతో కలిసి పనిచేస్తూ, సమాజంపై సానుకూల ప్రభావం చూపే పరిష్కారాలను అభివృద్ధి చేయాలన్న తమ నిబద్ధతను ఈ నిధులు ప్రతిబింబిస్తాయని గూగుల్ పేర్కొంది. "అందరికీ ఉపయోగపడే ఏఐను రూపొందించడానికి బలమైన అకడమిక్ నాయకత్వం, భాగస్వామ్యం అవసరం. ఈ నిధుల ద్వారా భారతదేశంతో పాటు ప్రపంచవ్యాప్తంగా

మైనారిటీ యువతకు ఉచిత నైపుణ్య శిక్షణ

అర్హులైన అభ్యర్థులు ఈ నెల 24లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి

మంచిర్యాల, 21,నవంబర్ (ప్రజాజ్యోతి): తెలంగాణ ప్రభుత్వ మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మైనారిటీ యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించే లక్ష్యంతో ఉచిత నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమాలను ప్రారంభిస్తున్నట్లు జిల్లా మైనారిటీల సంక్షేమ శాఖ అధికారి శ్రీమతి నీరటి రాజేశ్వరి తెలిపారు.తెలంగాణ మైనారిటీ స్టడీ సర్కిల్ అండ్ కెరీర్ కౌన్సెలింగ్ సెంటర్, హైదరాబాద్ ఆధ్వర్యంలో ఈ శిక్షణ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రానికి చెందిన ముస్లిం, క్రైస్తవ, సిక్కు, జైన, పార్సీ, బౌద్ధ మతాలకు చెందిన అర్హులైన అభ్యర్థుల నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఎలక్ట్రిక్ వెహికల్ (ఈవీ) నైపుణ్యాభివృద్ధి శిక్షణ, సైబర్ సెక్యూరిటీ (ఎస్ఓసీ, డీఎఫ్ఐఆర్) బాలికలకు ప్రత్యేక బ్యాచ్, జనరల్ కేటగిరీ సైబర్ సెక్యూరిటీ శిక్షణ, ప్రాథమిక కంప్యూటర్లు, సాఫ్ట్ స్కిల్స్, వ్యక్తిత్వ వికాసం, ప్రాథమిక కంప్యూటర్లు, డేటా అనలిటిక్స్, మెడికల్ కోడింగ్ అండ్ బిల్లింగ్ వంటి ఆరు కోర్సులను అందుబాటులోకి తీసుకొస్తున్నట్లు వివరించారు. ప్రతి కోర్సులో 60 సీట్లు మాత్రమే ఉన్నాయని వివరించారు.ఆసక్తి, అర్హత కలిగిన మైనారిటీ యువత వెబ్‌సైట్ ద్వారా ఈ నెల 24వ తేదీలోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. పరిమిత సంఖ్యలో సీట్లు ఉన్నందున ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.మరిన్ని వివరాలకు హైదరాబాద్‌లోని తెలంగాణ మైనారిటీ స్టడీ సర్కిల్, ఇందిరా ప్రియదర్శిని డిగ్రీ కళాశాల ప్రాంగణం, ఎంఏఎం క్యాంపస్, ఇంటర్మీడియట్ బోర్డు వెనుక, శ్రీ బాలాజీ ఎనక్లేవ్, గోషామహల్, నాంపల్లి చిరునామాలో సంప్రదించవచ్చని తెలిపారు. 040-23236112, 9059050062 నంబర్లకు ఫోన్ చేయవచ్చని, ఈ-మెయిల్ ద్వారా కూడా వివరాలు పొందవచ్చని పేర్కొన్నారు. పని దినాల్లో ఉదయం 10.30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు సంప్రదించాలని జిల్లా మైనారిటీల సంక్షేమ శాఖ అధికారి నీరటి రాజేశ్వరి కోరారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు



ఖానాపూర్ నవంబర్ 21 (ప్రజా జ్యోతి) ఖానాపూర్ పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ధ్యావతి రాజేశ్వర్ బైకు ప్రమాదం లో కాలుకు గాయమై చికిత్స నిమిత్తం ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న విషయాన్ని తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు జంగిలి శంకర్‌తో పలువురు నాయకులు శనివారం వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. కార్యక్రమం లో డిసిసి కార్యదర్శి అంకం రాజేందర్ సర్పంచుల మండల ఫోరం అధ్యక్షులు రాజు నాయకు పి ఎస్ ఎస్ చైర్మన్ శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కొడిమ్యాల వీరేష్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు